కర్నూలు | నంద్యాల

వార్త

31 అక్టోబర్ 2025 శుక్రవారం పేజీలు 4


# 40 లక్షలు ఆర్థికసాయం.. అందించిన వేమూరి కావేరి ట్రావెల్స్

**కర్నూలు, హాస్పిటల్అక్టోబర్ 30 ప్రభాతవార్త**
ఈ నెల 24వ తేదీన చిన్నటేకూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటన బాధితులకు కావేరి ట్రావెల్స్ యాజమాన్యం రూ.40 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో కావేరి ట్రావెల్స్ ప్రతినిధులు మంత్రి టి.జి భరత్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో బస్సు దుర్ఘటనలో మరణించిన మరియు గాయపడిన వారికి చెక్కు రూపంలో మంత్రికి అందజేశారు.చిన్నటేకూరు సమీపంలో ఈ నెల 24 న జరిగిన కావేరీ బస్సు దుర్ఘటన లో మరణించిన వారికి రెండు లక్షల రూపాయల చొప్పున 17 మంది పెద్దవారు , ఇద్దరు చిన్న పిల్లలు మొత్తం 19 మందికి రూ.38 లక్షలు , తీవ్రంగా గాయపడిన నలుగురు కి రూ.50 వేల చొప్పున మొత్తం 2 రెండు లక్షలు మొత్తం రూ.40 లక్షల చెక్కును అందచేశారు.



## నీట మునిగిన పంటలను పరిశీలించిన కలెక్టరు



**నంద్యాల, అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి :**
మొంథా తుపాన్ దెబ్బకు దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టరు రాజకుమారి జేసి కార్తీక్‌లు జిల్లా వ్యాప్తంగా కలియ తిరిగ పరిశీలించారు. జేసి చాగమర్రి మండలంలో పర్యటించగా కలెక్టరు బండి అత్మకూరు మండలంలోని పర్యటించి పంటలు పరిశీలించారు. ఈసందర్భముగా సంతజూటూ, కోడూరు. పొలాల్లోకి వరి పంటలను కలెక్టరు పరిశీలించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ తుపాన్ ప్రబావముతో నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాల్లో కురిసిన బారీ వర్షాల కారణంగా అన్ని మండలాలోకూడా పంట నష్టం అంచనాలను రైతుల వారీగా ఎపిఎఐయంయస్ అప్లికేషన్‌లో నమోదు చేయాలని కలెక్టరు వ్యవసాయ అదికారులకు అదేశాలు జారీ చేశారు. ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయ అదికారి ద్వారా అంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం (ఎపి ఎఐయంయస్) యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ రైతు కూడా ఈ ప్రక్రియలో మినహాయించబడకూడదని పంట నష్టం అంచనాలు 100శాతము ఖచ్చితంగా ఉండేలా అదికారులు పని చేయలన్నారు.



# జీఎస్టీపై లభించని ఊరట..

# కొత్త ధరలకు.. టాటా..!



- పాత ధరలకే విక్రయాలు.. అమలు కానీ కొత్త పాలసీ..
- వినియోగదారులపై తగ్గని భారం..
- ఫలితం ఇవ్వని అవగాహన సదస్సులు..
- పోస్టర్ల ఆవిష్కరణకే పరిమితం..
- ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై చర్యలు ఏవీ..




"మధ్య తరగతి ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ(వస్తు వినియోగ పన్ను) సంస్కరణకు శ్రీకారం చుట్టింది.. ప్రజలు నిత్యం వినియోగించే వస్తువులపై జీఎస్టిని తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.. ఇది జరిగి సుమారు నెల రోజులుదాటుతున్నా వినియోగదారులకు మాత్రం ఊరట లభించడం లేదు.. అన్ని సరుకులను పాత ధరలకే విక్రయిస్తూ వినియోగదారులనుండి దోపిడి చేస్తూ వారిని బురిడి కొట్టిస్తున్నారు.. అవగాహన ఉన్నవారు ప్రశ్నిస్తే వారికి సవాలక్ష సమాధానాలు చెబుతున్నారు..ఇక చదువురాని..అవగాహన లేని వారికి పాత రేట్లకే అంటగడుతూ దోపిడికి పాల్పడుతున్నారు.. చాలా వస్తువులపై కేంద్రప్రభుత్వం జీఎస్టీ తగ్గించినా వ్యాపారులు ఇంకా పాత పన్ను విధానమే అనుసరిస్తున్నారు.. వాస్తవానికి సామాన్యుడికి ఇప్పటికి ఎంత శాతం లాభం చేకూరింది.. వ్యాపారులు ఏ మేరకు ధరలు తగ్గించారన్నదీ తెలియడం లేదు.. దీనిపై అధికారులు క్షేత్రస్థాయిలోఅవగాహన కల్పించాల్సి ఉంది.. అలాగే అధికారులు సామాన్యుల మాదిరి దుకాణాల్లో కొనుగోలు చేసి వాస్తవాలను పరిశీలిస్తేనేజీఎస్టీ 2.0 ఫలాలు ప్రజలకు చేరువవుతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు"..

**కోసిగి, అక్టోబరు 29, ప్రభాతవార్త**
సామాన్యులకు ఊరటనిచ్చేలా కేంద్ర ప్రభుత్వం చాలా వస్తువులపై, నిత్యావసర సరుకులపై జీఎస్టిని తగ్గించినా..వ్యాపారులు మాత్రం దోపిడీ ఆపడం లేదు.. చాలా మంది వినియోగదారులకు జీఎస్టీ తగ్గిన విషయం పెద్దగా తెలియక పోవడంతో పాత ధరలకే వస్తువులను విక్రయిస్తున్నారు.. వినియోగదారులపై భారం మోపుతూ మోసగిస్తున్నారు.. జీఎస్టీ 2.0 విధానం అమల్లోకి వచ్చి మాసం రోజులు దాటింది.. గత సెప్టెంబరు 22 నుంచి సుమారు 83 కేటగిరిలకు సంబందించిన వస్తువులు, సేవలు, మందులపై కేంద్రం స్లాబ్‌లకే పరిమితం చేసింది.. కానీ ఎక్కడా ఇవి పూర్తి స్థాయిలో అమల్లోకి రావడం లేదు.. వ్యాపారులు అసలు ధర చెప్పడం లేదు.. పాత సరుకు ఎంత ఉందో చెప్పే వారెవ్వరూ కనిపించడం లేదు.. తగ్గిన జీఎస్టీ స్లాబ్ వల్ల ప్రజలకు ఎప్పటికీ...

• వివరాలు 2లో

## మ్యాట్రిమోనియల్ మోసాలపై జాగ్రత్త

**- ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**
ఇటీవలి కాలంలో వివాహ సంబంధిత వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్, సోషల్ మీడియా వేదికల ద్వారా మ్యాట్రిమోనియల్ మోసాలు పెరుగుతున్నాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ప్రేమ, పెళ్లి పేరుతో నమ్మకం పొందిన నేరగాళ్లు వ్యక్తిగత, ఆర్థిక వివరాలను సేకరించి అమాయకులను మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మోసగాళ్లు నకిలీ పేర్లతో ఆకర్షణీయమైన ప్రొఫైళ్లు సృష్టించడం, విదేశాల్లో ఉన్నట్లు చెప్పి అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అడగడం, పెళ్లికి ముందు పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం, వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి పద్ధతులతో మోసాలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వివాహ సంబంధాల విషయంలో పూర్తి అప్రమత్తత అవసరమని ఎస్పీ సూచించారు. డబ్బు లేదా వ్యక్తిగత వివరాలు ఇవ్వకముందు ఆ వ్యక్తి విశ్వసనీయతను పరిశీలించాలని, కుటుంబ సభ్యులతో చర్చించాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేయవచ్చు లేదా వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. కర్నూలు జిల్లా సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని కూడా సంప్రదించవచ్చు. ప్రజలు ఈ తరహా మ్యాట్రిమోనియల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కూళ్ళ బస్సులు

- స్కూల్ బస్సుల్లో భద్రత ఎంత
- నిభంధనలకు పాతర
- బస్సుల్లో మోతాదుకు మించి విద్యార్థులు
- కొరవడిన సంభంధిత అధికారుల పర్యవేక్షణ



**ఆలూరు,అక్టోబరు 30,ప్రభాతవార్త:**
సంభంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో మోతాదుకు మించి విద్యార్థులను ఎక్కించుకొని వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ స్కూళ్ళ బస్సులు, పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు నియోజకవర్గంలోని దాదాపు చుట్టుప్రక్కల 30 కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామాల నుండి విద్యార్థులు వచ్చేందుకు యాజమాన్యాలు బస్సులను ఏర్పాటు చేసుకున్నారు. వాహనాల డ్రైవర్లకు నిర్ణయించిన సమయంలోపుల విద్యార్థులను పాఠశాలకు చేర్చాలని నిభంధన పెట్టడంతో వాహనాల డ్రైవర్లు సమయానికి చేరాలని అతివేగంతో బస్సులను రోడ్లపై నడుపుతు విద్యార్థులను పాఠశాలలకు చేరుస్తున్నారు. ముందే అంతంత మాత్రంగానే కండిషన్‌తో ఉన్న బస్సులు అతివేగంగా నడపడడం వలన ఏదైన జరగకూడనిది జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆంధోళన చెందుతున్నారు. స్కూళ్ళ యాజమాన్యం దశాబ్దాల క్రితం కొనుగోళ్ళు చేసిన బస్సులనే నేటికి నడుపుతున్నారు. గ్రామాల నుండి విద్యార్థులను పాఠశాలలకు చేర్చేందుకు స్కూల్ ఫీజులతో కలిపి ముందుగానే కార్పోరేట్ స్థాయిలో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. విద్యార్థులను తీసుకొని వచ్చి తిరిగి వారిని భద్రంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలనే నిభంధనతో చార్జీలు భారీగానే వసూలు చేసుకొని అరకొర వసతులతో ఉన్న బస్సులు నడుపుతు విద్యార్థుల భవిషత్తుతో చెలగాటం ఆడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకే బస్సు మండలంలోని అన్ని గ్రామాలు తిరిగి విద్యార్థులను తీసుకువచ్చి తిరిగి వారిని ఇళ్ళకు చేర్చాలని యాజమాన్యం చెప్పడంతో డ్రైవర్లు తమ ఉద్యోగాలను దృష్టిలో పెట్టుకొని సమయ పాలన పాటించేందుకు వారు తమ జీవితాలతో పాటు విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టి బస్సుల ఖండిషన్ స్థాయికి మించి అతివేగంగా నడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముందే గ్రామాలకు వెళ్ళే రోడ్లు అంతంత మాత్రమే ఉండడం సమయపాలన కోసం డ్రైవర్లు మితిమీరిన వేగంతో బస్సులు నడుపుతున్నారని తమ పిల్లల భవిషత్తు కోసం వేలాది రూపాయలు ఫీజులు చెల్లిస్తున్నామని అయిన యాజమాన్యం కాలంతీరిన బస్సులనే నడుపుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది డ్రైవర్లు తప్పతాగి డ్రైవింగ్ చేస్తున్నారని పలుమార్లు విద్యార్థులు సమంత స్కూల్ యాజమాన్యానికి విషయం తెలిసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. ప్రతి ఏడాది బస్సుల కండిషన్ ఎలా ఉంది అని సంభంధిత ఆర్టీఓ అధికారులు నామమాత్రంగా పరిశీలించి చేతులు దులపేసుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు ఏదైన సంఘటన జరిగితేనే హడావుడి చేస్తారని, ముందు జాగ్రత్తగా ఎలాంటి తనిఖీలు చేయరనే విమర్శలు వస్తున్నాయి. కావున సంభంధిత తనిఖీ అధికారులు అప్పుడప్పుడు అయిన స్కూళ్ళ బస్సులను తనిఖీ చేస్తే విద్యార్థుల జీవితాలకు భద్రత కల్పించిన వారు అవుతారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఉద్యాన పంటల.. సాగు పెంచాలి

**: మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**
జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచి, రైతులకు అధిక ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మూడు రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించ బడింది. గురువారం వ్యవసాయం, ఉద్యాన, పశు సంవర్ధక, మార్కెటింగ్, డిఆర్డిఏ, మెప్మా, నాబార్డు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ డా. ఏ. సిరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులకు పరస్పర అవగాహన ఉండటం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రైతులు ఒక్క పంటపైనే ఆధారపడకుండా, పలు పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాంకేతికత, ఎరువులు, పురుగుమందుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. బత్తాయి, నిమ్మ, దానిమ్మ వంటి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడమే కాకుండా, డ్రిప్ ఇరిగేషన్ మరియు ఆయిల్ పామ్ సాగును పెంపొందించే చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓ) సంఖ్యను పెంచి, రైతుల ఆదాయం పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. నాబార్డు ద్వారా రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (ఆర్ఐడీఎఫ్) నిధులను వినియోగించి చెక్ డ్యామ్‌లు, మార్కెట్ యార్డులు, కోల్డ్ స్టోరేజ్‌లు వంటి మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. స్టాండ్ అప్ ఇండియా పథకంపై అవగాహన కల్పించి, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళలకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చేనేతలకు ముద్ర రుణాలు, సీసీఆర్సీ కార్డుదారులకు రుణాల మంజూరు, డిఆర్డిఏ మరియు మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం రామచంద్రరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ ఈవోను కలసిన శ్రీశైలం చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు30,ప్రబాతవార్త :**
తిరుమల తిరుపతి ఈవో అనిల్ సింఘాల్ ను శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పొంతుగుంట రమేష్‌నాయుడు గురువారంనాడు మర్యాద పూర్వకంగా కలిసారు.తదుపరి శ్రీస్వామి వారి శేషవస్త్రం,ప్రసాదం అందజేయడం జరిగింది.దోర్నాల వద్ద భక్తుల కొరకు తిరుమల తిరుపతి ద్వారా ఒక వసతి సముదాయం డార్మెంటరిని,శ్రీశైలంలో టిటిడి వసతి సముదా యాన్ని నిర్మించాలని వినతిపత్రంను అందజే యడం జరిగింది.స్పందించిన ఈవో టిటిడి తరుపున పాలకమండలి సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి పది రోజుల్లో శ్రీశైలం దర్శనానికి వచ్చి ఈ వసతి సముదాయాల గురించి పరిశీలించి ఈవోకు పూర్తి నివేదిక అందజేస్తామని చెప్పరన్నారు.వసతి గదులు సముదాయం నిర్మిస్తామని చెప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడి ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాశ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.



# గేర్ మార్చిన..జగన్..!



డైరెక్ట్ గా ముఖ్య నాయకుల్ని.. ముందు పెట్టుకుని మరీ.. అధ్యక్షుడు జగన్ రెడ్ బజర్ నొక్కారా..!? పార్టీ కార్యక్రమాల విషయంలో సీరియస్ గాలేని మమ బ్యాచ్ ఇక ఇంటికే.. నంటూ డైరెక్ట్ గానే చెప్పేశారా? ఇన్నాళ్లూ ఒక లెక్క.. ఇప్పటినుంచి ఒలెక్క.. నేను గేర్ మార్చేశా.. మీరు స్పీడ్ అందుకోకుంటే.. కష్టమని ఏ సందర్భంలో చెప్పారు జగన్? ప్రస్తుతం ఆయన ప్లానింగ్ ఎలా ఉంది..? వైసీపీ.. తాడేపల్లి సెంట్రల్ ఆఫీస్లో ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో పలు ఆసక్తికర పరిణామాలు జరిగినట్టు తెలుస్తోంది. పార్టీని కింది స్థాయి నుంచి బలోపేతం చేసే విషయంలో కొందరు నియోజకవర్గ ఇన్చార్జ్ లు నిర్లక్ష్యంగా ఉంటున్నారని, వాళ్ళ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, జిల్లా అధ్యక్షులు కూడా నియోజకవర్గాల్లో ఏం జరుగుతోందో సరైన నివేదికలు ఇవ్వటం లేదని పార్టీ అధ్యక్షుడు జగన్ క్లాస్ తీసుకున్నట్టు సమాచారం.

- ముఖ్య నాయకులకు జగన్ వార్నింగ్..?
- పనిచేసే వారికే పెద్దపీట
- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాల్సిందే
- పార్టీ మీద ఫోకస్ చేయని వారిపై వేటు తప్పదు
- ఎమ్మిగనూరు వైసిపిలో గందరగోళం బుట్టాను తప్పించేశారు..?
- ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జీగా ఎర్రకోట రాజీవ్‌రెడ్డి
- పంతం నెగ్గించుకున్న ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి
- పార్టీ మారే యోచనలో వైసిపి సీనియర్ నాయకులు





**కర్నూలు అక్టోబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో ఆర్డినేటర్లతో పాటు పార్లమెంట్ పరిశీలకులతో సమావేశం నిర్వహించిన జగన్.. వారిలో కొంతమందికి క్లాస్ పీకారని చెప్పుకుంటున్నాయి వైసీపీ వర్గాలు. కొందరు పార్లమెంట్ పరిశీలకులు నియోజకవర్గాల్లో తిరిగి జరుగుతున్న వాస్తవ పరిస్థితులపై ఇచ్చిన నివేదికలకు, జిల్లా అధ్యక్షుల నివేదికలకు పొంతన లేదని.. కొన్ని చోట్ల ఇప్పటికీ ఉన్న గ్రూపుల సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని పార్టీ అధ్యక్షుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. బూత్ లెవల్ కమిటీల ఏర్పాటుతో పాటు పార్టీ నిర్మాణం కూడా అనుకున్న సమయానికి పూర్తి కావాలని.. అలా కాకుండా అప్పటికప్పుడు చూద్దాంలే అనుకుంటూ.. బూత్ కమిటీల్లో ఎవరో ఒకరి పేర్లు పెట్టేసి చేతులు దులుపుకుంటే.. తర్వాత కఠిన చర్యలుంటాయని ముఖ్య నాయకుల్ని హెచ్చరించారట జగన్. కొంతమంది నియోజక వర్గాల ఇన్చార్జ్ తో పాటు జిల్లా అధ్యక్షుల పనితీరు కూడా సరిగా లేదని, గ్రామాల్లో తిరగకుంటే సమాచారం ఎక్కడి నుంచి....

• వివరాలు 2లో

## అందరి .. నోటా..

# పంచాయతీ ఎన్నికల..మాటే..!

- రోటేషన్ పద్ధతిల్లోనే పంచాయతీ స్థానాల కేటాయింపుపై కసరత్తు
- పట్టుకోసం కూటమి .. పరువు కోసం వైసీపీ
- కోడుమూరు పంచాయతీపైనే నేతల దృష్టి



**కోడుమూరు,అక్టోబర్ 30, ప్రభాతవార్త ః**
రానున్న స్థానిక పంచాయతీ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలన్నీ సమాయత్తం అవుతున్నాయి. ప్రస్తుత పంచాయతీ పాలక వర్గాల కాలపరమితి గడువుముగిస్సేలోపే స్థానిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు ఇది వరకే రాష్ట్ర ఎన్నికల కమీషన్ పలుదఫాలుగా కూటమి ప్రభుత్వంను ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ దిశగా కూటమి ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్డు ప్రకారంగా ఎన్నికలను నిర్వహించే ఆలోచనను వేగవంతం చేసేందుకు సర్వం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల పోరులో ముందుగా జరిగే పంచాయతీ ఎన్నికలపైనే అన్ని రాజకీయ పార్టీలన్నీ నిమగ్నమవుతున్నాయి. ఈ మేరకు కోడుమూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూడా పంచాయతీ ఎన్నికలపై జోరు ఊపందుకుంటోంది. దీంతో పలుచోట్ల నల్గురు కలిస్తే చాలు వారంతా పంచాయతీ ఎన్నికలపైనే చర్చ సాగిస్తున్నారు. ఇలా ఎవరి నోటా .. విన్నా ... అందరి మాట .. పంచాయతీ ఎన్నికల ప్రస్తావనపైనే చర్చించుకోవడంతో...

• వివరాలు 2లో

# మొంథా తుపాన్‌లో నష్టపోయిన రైతుల పంట పొలాల పరిశీలన

**: ఆత్మకూరు తహాశీల్దార్ రత్నరాధిక ఆధ్వర్యంలో రైతులకు భరోసా**
**: వడ్లరామాపురం, కురుకుంద, గ్రామాలలో పంట నష్టంపై ఆరా**
**: 3 రోజులపాటు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు**
**: రెవెన్యూశాఖకు ప్రత్యేక అభినందనలు తెలిపిన ఆత్మకూరు ప్రాంత ప్రజలు**



**ఆత్మకూరు, అక్టోబర్30, ప్రభాతవార్త:** మొంథా తుపాన్‌లో నష్టపోయిన రైతుల పంట పొలాలో గురువారం ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధిక పోలీసులతో కలసి ప్రత్యేకంగా పరిశీలన చేశారు. మొంథా తుపాన్‌లో నష్టపోయిన రైతులకు రెవెన్యూశాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో వడ్లరామాపురం, కురుకుంద గ్రామాలలో పంట నష్టంపై రైతులతో కలసి ఆరా తీశారు. 3రోజుల పాటు తుపాన్ వరదలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా రెవెన్యూశాఖ ఎంతో కీలకంగా పనిచేసింది. ఈ నేపధ్యంలోనే రైతన్నలకు ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కోసం ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలతో సుడిగాలి పర్యటన చేశారు. మొక్కజోన్న దాన్యం, రైతన్నలు సాగు చేసిన వరి, మినుము, తదితర పంటలను పరిశీలన చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తుపాన్ హెచ్చరికలతో అప్రమత్తం చేస్తూ ముందస్తు ప్రణాళికతో రెవెన్యూశాఖ ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడి మిగతాశాఖ ఉద్యోగులతో కలసి కట్టుగా నదులు, వాగులు, చెరువులు ప్రాజెక్టుల దగ్గర విధి నిర్వహణలో ముందుకు వెళ్లారు. తుపాన్ తగ్గుముఖం పట్టడంతో వరదనీరు ఉన్నప ్పటికి ప్రజల కోసం గ్రామాలకు వెళ్లి ఉదయం నుంచి ప్రజలతో కలసి పంట పొలాలను పరిశీలన చేశారు. ఆత్మకూరు – దోర్నాల జాతీయ రహదారిపై సిద్దాపురం అలుగు ఉధృత ంగా ప్రవహిస్తున్న నేపధ్యంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో వరద బాదితులకు భరోసా కల్పిస్తున్నారు. రెవెన్యూశాఖకు, ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధికకు గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరి వెంటా ఆత్మకూరు సిఐ రాము, ఎస్ఐ వెంకట నారాయణరెడ్డి, ఆర్ఐ ఆంజనేయులు, విఆర్ఓలు నాగభూషణం, మౌళాలి, పోలీసు సిబ్బంది, గ్రామీణ రైతులు, ప్రజలు, పాల్గొన్నారు.



## మొంథా తుపాన్ వరద బాధితులకు ఆత్మకూరులో నిత్యావసర సరుకుల పంపిణీ



**ఆత్మకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొంథా తుపాన్ వరద బాధితులకు నేను ఉన్నానంటూ భరోసా కలి ్పంచి మానవత్వం చాటుకునే విదంగా మరోసారి నిరూపించుకున్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘం ఏకలవ్యనగర్‌లో నివాసం ఉంటున్న 20 నిరుపేద కుటుంబాలకు ఆత్మకూరు రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం బాష నిత్యావసర సరుకులను పంపిణి చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ నిత్యావసర సరుకులో సన్నబియ్యం, చక్కెర, కందిపప్పు, కారెం, పసుపు, సబ్బులు ఇతర సరుకులు అందించి ఆకలితో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచారు. ఈ సందర్బంగా ఆకుల సలాం బాష విలేకరులతో మాట్లాడుతూ సమాజ సేవ కోసం పాటుపడే విదంగా ముందుంటానని అన్నారు. గత నాలుగు రోజుల పాటు ఆత్మకూరు పట్టణంలో మొంథా తుపాన్‌కు ప్రజలు వివిద కాలనీలలో వరద నీళ్ళలో విలవిలాడరని కొనియడారు. పట్టణంలో ఏ కుటుంబానికి అవసరం వచ్చిన నేను ఉనాన్నంటూ భరోసా కల్పించి తాను సంపాదించిన దానిలో పది మందికి ఆర్థిక సహాయం అందించడమే తమ ఆశయమని చెప్పారు. ప్రస్తుతం పట్టణంలో వరదలో తుపాన్‌తో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి చేయడం ప్రజల ఆశీస్సులు అని తెలియజేశారు. సమాజంలో మానవత్వం చాటుకోని వరదలో ఇబ్బందులు పడుతున్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు స్వచ్చందంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. వరదలో ఎన్నో కుటుంబాలు ఇళ్ళలో వరదపునీరు చేరి అన్నం తినలేని దుస్థితి నెలకొందన్నారు. ఒకవైపు రైతులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని మొంథా తుపాన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున ప్రజలకు తమ వంతు సహాయం అందించేందుకు ఎల్లావేళాల ముందుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైజుల్లా, షఫి, రఫిక్, సిరాజ్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితులకు శిక్ష

**– నిందితులకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష – ఒక్కొక్కరికి రూ.15 వేలు జరిమానా**



**హాలహర్వి, అక్టోబరు30, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్విలో ఓ మహిళ హత్యాయత్నం కేసులో నిందితులకు ఐదు సంవత్సరాల సాధారణ జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చినట్లు ఎస్ఐ మారుతి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో హాలహర్వి గ్రామంలో ఓ మహిళను అదే గ్రామానికి చెందిన మంగలి రంగన్న, భార్య మంగలి ఎర్రమ్మలు ఓ మహిళను లైంగికంగా వేధించి, కట్టెతో దాడి చేశారు. దీంతో బాధితురాలు మంగలి రంగన్న, భార్య మంగలి ఎర్రమ్మపై హాలహర్వి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ మంగలి రంగన్న, భార్య మంగలి ఎర్రమ్మలపై ఐపీసీ సెక్షన్లు 448, 323, 509, 354, 307 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితులపై నేరం రుజువు కావడంతో కర్నూలు 7వ ఏడీజే కోర్టు జడ్జి నిందితులు మంగలి రంగన్న, భార్య మంగలి ఎర్రమ్మకు ఐదు సంవత్సరాల సాధారణ జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.15 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ వివరించారు.

## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అధికారులు



**గడివేముల, అక్టోబరు30, ప్రభాతవార్త;** పంటలు నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెంకటరమణ, ఏఓ పవన్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గడివేముల, చిందుకూరు గ్రామాల్లో మొంథా తుఫాన్ ధాటికి నష్టపోయిన పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ఏయే పంటలు వేశారు, ఎన్ని ఎకరాల్లో సాగుచేశారు, నష్టం వివరాలను సేకరించారు. నష్ట నివేదికలను తయారు చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు చెప్పారు. నష్టపోయిన ప్రతిరైతుకు ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## తహసీల్దార్ కాళ్లు పట్టుకున్న కస్తూర్బా పాఠశాల విద్యార్థి తల్లి

**: పిల్లల సమస్యలు తెలుసుకున్న తహసీల్దార్ : తక్షణమే జిల్లా నుంచి వచ్చిన జీసీడీఓ స్నేహలత**



**మద్దికెర, అక్టోబరు30, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన మద్దికెరలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని గురువారంనాడు వారి తల్లిదండ్రులు పిల్లలతో కలిసి ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ గుండాల నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని సమస్యలు తెలుసుకుని ఉన్నతాధి కారికి తెలియజేశారు. సాయంత్రం జిల్లా నుంచి జీసీడీఓ స్నేహలత బయలుదేరి కస్తూర్బా పాఠశాలకు చేరుకుంది. పిల్లల సమస్యలను తెలుసుకుంది. ఉదయం ధర్నా చేసిన పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలను అనేక రకాలుగా చిత్రహింసలకు గురి చేయడంతో పాటు కుల వివక్షత ప్రిన్సిపల్ చూపిస్తోందని వాపోయారు. గతంలో ఈ ప్రిన్సిపాల్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం వల్ల పాఠశాలలో ఉన్న సమస్యలను వీడియో తీసి మా పిల్లలు బయటకు వదలడం వల్ల గుర్తు పెట్టుకుని బాత్ రూమ్‌లోకి వెళ్లనీయకుండా తాళాలు వేయడం, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడిందని విద్యార్థినీలు తెలపడంతో ఇక్కడ ధర్నా చేయడం జరిగిందన్నారు.

## 87వ విశ్వ శాంతి మహాయాగ మహోత్సవం



**ఎమ్మిగనూరు రూరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త;** పట్టణంలోని వై డబ్ల్యూ సి గ్రౌండ్ నందు విశ్వశాంతి మహాయాగ మహోత్సవంకువచ్చు నియోజవర్గం లోని ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ యాగంలో కుల మతాలకు అతీతంగాపాల్గొని విజయవంతం చేయాలని శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ తెలిపారు. శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ యాగాన్ని కుటుంబ సమేతంగా యాగంలో పాల్గొని పూజ, నైవేద్యాలు తో ఈ యాగానికి ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకుని మీకు తోచిన సహాయం ఇవ్వచ్చని ఈ యాగం వచ్చువారు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రము అల్పాహారం ఉంటుందని అలాగే ఈ శాంతి యాగం అక్టోబర్ 31 నుంచి నవంబర్ 14 తేదీ వరకు నిర్వహించబడునని స్వామీజీ తెలియజేశారు.

## యాగంటిలో పంచరత్నములు ఉచిత నాటక ప్రదర్శన

**బనగానపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్తః**



మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి నందు నవంబరు 5న నిర్వహిం చనున్న పంచరత్నములు అనే ఉచిత నాటక ప్రదర్శనలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బనగానపల్లె పట్టణ మాజీసర్పంచ్ బీసీ రాజారెడ్డి అవిష్కరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా కళాక్షేత్రం కర్నూలు బనగానపల్లె అరుణభారతి సాయితీ సంస్థ ఆధ్వర్యంలో యాగంటి క్షేత్రం నందు పంచరత్నములు అనే ఉచిత నాటక ప్రదర్శనల కార్యక్రమం ఏర్పాటు చేశారు. 5న 8గంటల నుండి నాటక ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. ఈసందర ్భంగా ప్రముఖ కళాకారులచే పడక శ్రీను, శ్రీకృష్ణ తులాభారం, గయోపాఖ్యానం, యుద్దసీను, భవానీ సీను, సత్యహరిచంద్ర నాటకప్రదర్శలుంటాయని నిర్వాహకులు తెలిపారు. వీటికి సంబంధించిన వాల్‌పోస్టర్‌లను బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా అవిష్కరించారు. యాగంటి ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర్‌రెడ్డి టిడిపి నాయకులు అమర్నాథ్‌రెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, పాతపాడు శంకేశ్వర్‌రెడ్డి, సాధుకొట్టం రామశేఖర్, భూషన్న పాల్గొన్నారు.

## ఆదోని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి



**ఆదోనిలీగల్, అక్టోబరు 30, ప్రభాతవార్త;** ఆదోని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఉప సంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్‌బాషా డిమాండ్ చేశారు. గురువారం ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు కూడలిలో విద్యార్థులతో కలిసి మానవహారంగా నిలబడ్డారు. ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు డి.సోమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్‌బాషా మాట్లాడుతూ పీపీపీ విధానం ద్వారా ఆదోనిలో ఉన్న మెడికల్ కళాశాలను పీపీపీలో భాగంగా ప్రైవేటీకరణకు పూనుకోవడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారం లో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాల సీట్లను అమ్మకానికి పెట్టారంటూ రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్, ఇతర ప్రజాప్రతినిధులు ప్రచారాలు చేశారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తిగా మెడికల్ విద్యను సామాన్యులకు అందుబాటులోకి తెస్తామని అనేక హామీలను ఇచ్చారన్నారు. కానీ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే పీపీపీ విధానాన్ని ఎత్తి వేయాలన్నారు. రాష్ట్రంలో 107, 108 జీవోల వల్ల మెడికల్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోపే వాటిని రద్దు చేస్తామని చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వాటిని రద్దు చేయకుండా కాలయాపన చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ ఆఫీస్ బేరర్స్ శరత్‌కుమార్, రంగస్వామి, థామస్, దస్తగిరి, పట్టణాధ్యక్ష, కోశాధికారులు శ్రీకాంత్, శేఖర్, సహాయ కార్యదర్శులు శివ, మోహన్, ఉపాధ్యక్షులు హుసేని, వినయ్, వీరేష్, గర్ ్ల్స కమిటీ నాయకురాళ్లు భార్గవి, మౌని, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి పంటకు నష్టపరిహారం



**ఆళ్లగడ్డ, అక్టోబరు 30, ప్రభాతవార్తః** జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన ్న పంటల పరిశీలనలో భాగంగా గురువారం జిల్లా జాయింట్ కలెక్టరు కొల్లా బత్తుల కార్తీక్ ఆళ్లగడ్డమండలంలో పంట నష్ట అంచన ప్రక్రియను ప్రారంభిచారు. మండలంలోని మిట్టపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా వేయడంలో తగుసూచనలు, సలహాలు ఇస్తు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి పంటకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. నంద్యాల జిల్లాలోని ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడ మిస్ కాకుండా జాగ్రత్తగా పకడ ్బందిగా కార్యక్రమం పూర్తిచేయాలన్నారు. ఈక్రాఫ్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా ఈజీగా నమోదుచేయవచ్చని వ్యవసాయ అధికారులు ప్రతిరైతును సంప్రదించి అధార్‌కార్డులు పరిశీలించి పంటనష్టం కార్యక్రమాని ్న పూర్తిచేయాలన్నారు. మొంథా తుఫాన్‌ప్రభావంతో పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇందులో రైతులు ఎలాంటి అందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈకార ్యక్రమంలో మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, మండల వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది వీఆర్వో పాల్గొన్నారు.

## మిడుతూరులో ఫోక్సో కేసు నమోదు

**మిడుతూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులో ఓ మైనర్ బాలికను వేదింపు కేసులో పి.నాగచరణ్ అనే వ్యక్తిపై బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు ఎస్సై ఓబులేష్ తెలిపారు. గురువారం ముద్దాయిని కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండ్‌కు అదేశించినట్లు ఎస్సై తెలిపారు.

## డ్రైనేజి సమస్యను పరిష్కరించాలనీ అధికారులకు ప్రజలు మొర

**: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామనీ హామీఇచ్చిన అధికారగణం**



**పగిడ్యాల, అక్టోబరు 30, ప్రభాతవార్త :** పాలమర్రిలో డ్రైనేజి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నామనీ అధికారులకు ప్రజలు తెలిపారు. దీంతో స్పందించిన ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం గురువారం గ్రామానికి వెళ్లి పరిశీలించారు. డ్రైనేజి, సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలుతీసుకుంటామనీ తెలిపారు. విద్యుత్ దీపాలు వెలగడంలేదనీ దీంతో రాత్రివేళల్లో వీదుల్లో తిరగడానికి ఇబ్బందులకు గురవుతున్నామనీ, పొద్దస్తామానం పొలంలోపనిచేసి రాత్రివేళల్లో కిరాణం షాపుకు వెళ్లి నిత్యావసర వస్తులు తీసుకుని వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామనీ స్పందించి సస్యను పరిష్కరించాలనీ అధికారుల దృష్టికితెచ్చారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్ పాల్గొన్నారు.

## టాటా కంపెనీ సోలార్ ప్లాంట్ రైతులకు ఉపాధి కల్పించాలి



**పత్తికొండ, అక్టోబరు 30, ప్రభాతవార్త:** టాటా కంపెనీ సోలార్ ప్లాంట్ రైతుల భూములను లీజుకు తీసుకుంటూ ఆ రైతు కుటుంబాలకు ఉపాధి కల్పించాలని హోసూరు ఎంపిటీసి నెట్టేకల్ డిమాండ్ చేశారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతు హోసూరు, పెద్దహుల్తి, గ్రామాల్లో భూమలు సమీకరించేటప్పుడు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. రైతు కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి లేదంటే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు టాటా సోలార్ ప్లాంట్ల యజమానులు ఆయా గ్రామాలను దత్తకు తీసుకోవాలని దాదాపు 30 సంవత్సరాలు లీజుకు తీసుకునే పరిస్థితుల్లో ఆ కుటుంబాలు కొంత మంది రైతులు భూములపై పంటలు తీసి జీవనాధారం సాగించేవారు. సారవంతమైన భూములను ఒక ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని రెండు సంవత్సరాలకు ఒకసారి 5శాతం ఇవ్వాలని కేంద్రం నియనిభంధనల ప్రకారం రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## శ్రీపేట రామాలయంలో రాముడి విగ్రహం అవిష్కరణ

**కర్నూలు విద్య, అక్టోబరు 30, ప్రభాతవార్తః** ఈసం.చైత్రమాసంలో శతాబ్ది ఉత్సవాలు పూర్తిచేసుకున్న పేట మెయిన్ బజార్ శ్రీరామాలయం ముఖద్వారం పైన శతాబ్ది ఉత్సవాలకు గుర్తుగా శ్రీరాజ రామచంద్రుని 13 అడుగుల విగ్రహనిర్మాణం పూర్తి అయి కార్తీక శుక్ల ఏకాదశి 01-11-2025 శనివారం ఉదయం 8.30 గంటకు, రాజ్యసభ మాజీ సభ్యులు, కర్నూలు నగర అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన భారతీయ జనతాపార్టీ నాయకులు టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్‌ల చేతులమీదుగా అవిష్కరించబడుతుందని ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అద్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వాసవి గ్లోబుల్ పాఠశాల అధినేత సోమిశెట్టి వెంకట్రామయ్య, అఖిల భారత కరివేన నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి సరస్వతి హాస్పిటల్ అధినేత డా.వేణుగోపాల్, పాతబస్తిలోని శ్రీలలితపీఠం వ్యవస్థాపకులు గురుమేడా సుబ్రమణ్యం (సుబ్బిస్వామి), మాంటేసోరి పాఠశాల అధినేత రాజశేఖర్, గీతా ప్రచార సంఘం అధ్యక్షులు టివి రామన్న తదితరులు పాల్గొంటారని శ్రీరామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చిలుకూరు నందకిశోర్, మాజీ కార్పొరేటర్ విఠల్‌శెట్టి, ఆలయ ప్రధాన అర్చకులు మాళిగి హానుమేశాచార్య తెలిపారు. ఈసందర్బంగా కర్నూలు పుర ప్రజలందరు ఈబృహత్ కార్యంలో పాల్గొని ఆ ఏకాంతరాముని కృపకు పాత్రులు కాగలరని సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు.

## జీఎస్టీపై లభించని ఊరట.. కొత్త ధరలకు.. టాటా..!

(మొదటి పేజీ తరువాయి ) : ప్రయోజనం లభిస్తుందనే దానిపై స్పష్టత లేదు.. అధికారులు మాత్రం జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామంటూ ప్రకటనలకే పరిమితమవుతున్నారు.. కానీ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదు..

**మభ్యపెడుతున్న వ్యాపారులు:-**

ధనవంతులకు అవసరమైన టీవీలు, కూలర్లు, ఏసీల వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, కార్లు, మోటర్ సైకిళ్లపై కొంత వరకు ధరతగ్గినాకార్ల్లపై రూ.50 వేల నుంచి లక్ష వరకు మోటరు సైకిళ్లపై రూ. 15వేల వరకు తగ్గినట్లు చెబుతున్నారు..ఇక టీవీలపై రూ.3 వేలనుంచి రూ.4వేల వరకు తగ్గినట్లు చెబుతున్నారు..కానీ ఇవన్నీ దసరా ఆఫర్లతో కలిపి అమ్ముతున ్నట్లు వ్యాపారులు తెలుపుతునా ్నరు.ముఖ్యంగా సిమెంట్ ధరలు తగ్గడం లేదు..పాల ఉత్పత్తులు వద్ద పాత ధరల పట్టీనే పెడుతునా ్నరు..అలాగే పెట్రోల్, డీజల్ ధరలుఅస్సలు తగ్గించలేదు..వీటని ్నంటికి పాత సరుకు ఉందని చెప్పి సామాన్యులను మభ్యపెడుతున్నారు.. ప్రభుత్వ జీఎస్టీ స్లాబ్‌నుతగ్గించిన 83 కేటగిరీల వస్తువులు, సేవలు వంటి వాటి వివరాలు ప్రకటించింది..వీటి ధరలు కచ్చితంగా తగ్గించాల్సి ఉంది..పనీ ్నరు,టెట్రాప్యాక్ పాలు, చపాతీలు, రోటీలపై గతంలో 5శాతం జీఎస్టీ ఉండేది.. దానిని పూర్తిగా ఎత్తేశారు..దీంతో ఆయా వస్తువుల ధరలుతగ్గాల్సి ఉన్నా..పాత రేట్ల్లకే వ్యాపారులు విక్రయిస్తున్నారు..ఇక వెన్న, నెయ్యి, తృణధాన్యాలు, పంచదార, కాఫీ, సూప్‌లు, బేకింగ్‌పౌడర్, నిల్వ ఉంచిన ఎండు చేప, మాంసం రేట్లపై జీఎస్టీ గతంలో 12 శాతం ఉండేది.. ప్రస్తుతం కేవలం 5 శాతం వసూలు
చేయాలి..20 లీటర్ల తాగునీటి డబ్బాలు, కొబ్బరిపాలు, బాదం, జీడిపప్పుపాలు, అవిసెపాలు, బియ్యంపాలు, ఓటు పాలు, పండ్లుగుజ్జు, రసాలు, పాలు ఆధారిత పానీయాలపై గతంలో 18 శాతం జీఎస్టీ వసూలు చేసేవారు.. ఈ స్లాబ్‌ను 5కి పరిమితం చేసారు.. అయినా అవే రేట్లతో విక్రయాలు చేస్తూ సామాన్యులను దోచుకుంటున్నారు..

**పాతరేట్ల్లకే విక్రయాలు :-**

నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గినా ఎక్కుడ కూడా అమలు చేయడం లేదు.. సబ్బులు, హెయిర్ ఆయిల్, షాంపూలు, దువ్వెనలు,పౌడర్లపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది.. ఫేస్‌పౌడర్, షేవింగ్‌క్రీమ్, ఆఫ్టర్ షేవ్ లోషన్ల్లపై 18 శాతం ఉంటే జీఎస్టీని 5 శాతానికి పరిమితం చేసారు.. విద్యార్థులు ఉపయోగించుకునే ఎరైజర్లు, పుస్తకాలు, పెన్సిళ్లపై జీఎస్టీని ఎత్తేశారు.. జామెట్రీ, రంగుపెట్టెలు, పేపరు కార్టున్లూ తదితర వస్తువులపై ఉన్న 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు.. అరుదైన వ్యాధులకు సంబందించినమందులపై పూర్తిగా జీఎస్టీ ఎత్తేశారు.. యునాని, సిద్ధ, హోమియోపతి సహా అన్ని మందులు, ఆక్సిజన్ కిట్లు, రసాయనాలు, గ్లూకోమీటరు, సర్జికల్ వస్తువులపై 12 శాతం ఉంటే అది కాస్తా 5 శాతానికి పరిమితం చేసారు..వ్యవసాయ పరికరాలు, యంత్రాలపైగతంలె 12 నఉంచి 18శాతం జీఎస్టీ ఉండేది.. ప్రస్తుతం 5 శాతానికి తగ్గించేసారు.. వాహనాలపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉంటేఅది 18 శాతానికి కుదించారు..అయితే ఆయా దుకాణాల్లో తగ్గించిన రేట్లు ఎక్కడా అమలు కాకపోవడంతో వినియోగదారులకు పెద్దగాప్రయోజనం ఉండడం లేదు.. ఇప్పటికైనా సంబందింత అధికారులు తనిఖీలు నిర్వహిస్తే వినినయోగదారులకు మేలు జరిగే అవకాశం ఉంది..

## అందరి.. నోటా.. పంచాయతీ ఎన్నికల..మాటే..!

(మొదటి పేజీ తరువాయి ) : పంచాయతీ ఎన్నికల సరిళి వెడెక్కుతోంది. ఈ సారి జరిగే పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీలను ధీటుగా ఎదుర్కొనేందుకు ప్రత్యక్ష పార్టీ అయిన వైసీపీ పార్టీలతో పాటు వామపక్షాల పార్టీలు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. ఎవరి ఆలోచనలు ఎలా ఉన్నా .. ఈ ఎన్నికల్లో కూడా కూటమి పార్టీ పట్టును నిలుపుకునేందుకు ఆ పార్టీ కీలక నేతలంతా నియోజకవర్గంలోని కోడుమూరు,గూడూరు,సి.బెళగల్,కర్నూలు మండలాల్లోని పంచాయతీ స్థానాలపై ప్రత్యేక దృష్టిని సారేంచేందుకు సమాలోచనలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అదే ఊపుతోనే స్థానిక పోరులో పరువును నిలుపుకునేందుకు వైసీపీ పార్టీ కూడా వారి అంచనాలకు తగ్గట్టుగానే పోటీకి దిగేందుకు నేతలు మల్లగుల్లాలు పడుతున్నట్లు సర్వత్రావ్యక్తం అవుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్నే స్థానిక సంస్థల ఎన్నికలల్లో కూడా నియోజకవర్గంలో కూడా రాణించి అన్ని పంచాయతీ స్థానాలల్లో పసుపు జెండాను ఎగురవేసి పట్టునిలుపుకునేందుకు ఆ దిశగా సత్తాచాటే ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు పార్టీలతో పాటు వామపక్షాలు కూడా ప్రధాన పార్టీలతో ఢీ .. ఢీ అనే రీతిలో పోటీని ఎదుర్కొనేందుకు ప్రయాత్నాలు చేస్తు ్తంటే మరో పక్క కూటమి పార్టీలు కానీ ప్రతిపక్ష పార్టీల కీలక నేతలు కమ్యూనిటీలకున్న బలంకు ప్రాధాన్యతను గుర్తించక పోతే స్వతంత్రంగా పోటీచేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**రోటేషన్ పద్దతిల్లోనే పంచాయతీ స్థానాల కేటాయింపు :** ఈ సారి కూడా పంచాయతీ ఎన్నికల ప్రక్రియను రోటేషన్ పద్దతిల్లోనే పంచాయతీ స్థానాలను కేటాయించే పద్దతినే అధికారులు వినియోగించే పరిస్థితులున్నట్లు తెలిసింది. ఈ పద్దతినే గత పంచాయతీ ఎన్నికల్లో కూడా ఇదే విధానాన్ని కొనసాగించిన విషయం విదితమే. ఆ ప్రకారంగానే ఈ ఎన్నికల్లో కూడా పంచాయతీ స్థానాలను రోటేషన్ పద్దతిల్లోనే పంచాయతీ స్థానాల కేటాయింపు ఉంటుందనే విషయం తెరపైకి వచ్చిందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే రానున్న స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కొన్ని పంచాయతీ స్థానాల ఎంపిక రోటేషన్ పద్దతిని అమలు పరిస్తే అందరి ఆలోచనలు తారుమారు అయ్యే పరిస్థితులున్నాయనేది తెలుస్తోంది. ఈ విధానమే అమలైతే కోడుమూరు పంచాయతీ స్థానంగా గుర్తింపు వచ్చినప్పటి నుంచి నాటి ఎన్నికల వరకు రోటేషన్ పద్దతిల్లోనే ఎన్నికలు జరిగాయి. ఆ ప్రకారంగానే గత పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీలకు కేటాయించినట్లే ఈ సారీ జరిగే పంచాయతీ ఎన్నికల్లో కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ స్థానంను ఎస్టీలకు కేటాయించే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు వెళ్లడిస్తున్నాయి. ఏది ఏమైన స్థానిక సంస్థల ఎన్నికల పోరులో ప్రధాన రాజకీయ పార్టీల మద్యే పోటీ కీలకంగా మారనున్నాయి.

## గేర్ మార్చిన.. జగన్..!

(మొదటి పేజీ తరువాయి ) : వస్తుందని ప్రశ్నించినట్లు తెలిసింది. పార్టీ మీద ఫోకస్ చేయని వారి విషయంలో ఇక ఆలోచించి టైం వేస్ట్ చేసుకోవడం ఉండబోదని, పనిచేసే వారికే పెద్దపీట వేస్తామని క్లియర్, క్లారిటీగా చెప్పేసినట్టు సమాచారం. ఓవైపు పార్టీని బలోపేతం చేసుకోవటంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాల్సి ఉంటుందని.. అందుకు అందరూ రెడీగా ఉండాలని దిశానిర్దేశం చేశారట జగన్. తాను అంతర్గతంగా సర్వేలు చేయించుకుని తెప్పించుకున్న నివేదికలతో.. పార్లమెంట్ పరిశీలకులు, జిల్లా అధ్యక్షులు ఇచ్చిన నివేదికల్ని పోల్చి చూసుకుని తేడాగా ఉన్న వాళ్ళకు సీరియస్ క్లాస్ ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. కొందరు నేతలు అసలు పార్టీ కార్యక్రమాలకు కూడా సరిగా హాజరుకావటం కావటం లేదని.. మరికొందరు వెళ్ళినా ఏదో.. మమ అనిపిస్తున్నారు తప్ప అవసరమైన స్థాయిలో బూస్టప్ తీసుకురాలేకపోతున్నారంటూ కుండబద్దలు కొట్టేశారట వైసీపీ అధ్యక్షుడు. అలాంటి వారితో సమన్వయం చేసుకుని పార్టీ కార్యక్రమాలు స్పీడప్ చేయటంతో పాటు ఎప్పుడూ జనాల్లోకి వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించినట్టు తెలిసింది. నియోజకవర్గ ఇన్చార్జ్ లు ప్రజల్లోకి ఎన్నిసార్లు వెళ్ళారు.. పార్టీ అధ్యక్షులు, రీజనల్ కో ఆర్డినేటర్లు ఎన్నిసార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించారు వంటి డేటాను ముందు పెట్టుకుని మరీ...... ఎవరి పనితీరేంటో నా దగ్గర ఫుల్ రిపోర్ట్స్ ఉన్నాయని చెప్పినట్టు తెలిసింది. దీంతో ఇచ్చిన డెడ్ లైన్ లోపు పనితీరు మార్చుకోని నియోజకవర్గాల ఇన్చార్జ్ లను మార్చే అవకాశం ఉందని భావిస్తున్నాయి వైసీపీ వర్గాలు. అయితే.. గత సమావేశాలకు భిన్నంగా ఈ మీటింగ్ జరగటంతో..చివరి అవకాశంగా నేతలకు క్లారిటీ ఇచ్చినట్టు భావిస్తున్నారు. కొందరు నేతలు బయటకు కూడా రాకుండా తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, పనిచేయని వారిని పక్కన పెట్టేయటమే మేలన్న అభిప్రాయం వ్యక్తమవుతోందట పై స్థాయిలో. జగన్ క్లాస్ తర్వాత నేతల పనితీరు మారుతుందా..? మారని నేతలపై ఆయన చెప్పినట్లు ట్రైవేస్ట్ ప్రోగ్రాం లేకుండా యాక్షన్ స్టార్ట్ అవుతుందా..? జగన్ లెక్క ఎలా ఉండబోతోందన్నది చూడాలంటున్నారు పొలిటికల్ పండిట్స్. అయితే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీ ఇంచార్జీ గా బుట్టా రేణుక పార్టీ కార్యాలయంలో దూసుకెళ్ళుత్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈసారి బుట్టా రేణుక గెలుపు తథ్యం అనుకుంటున్న సమయంలో వైసిపి అధిష్ఠానం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఆశలపై నీళ్లు చల్లిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి మాత్రం ఈ సారి మా కుటుంబానికే టిక్కెట్ అంటున్న ప్రచారం పై గత కొన్ని నెలలుగా వైసిపి నాయకులు, కార్యకర్తలు గందరగోళంలో పడేసింది. అయితే ఎట్టకేలకు ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జీ గా ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి తన మనవడు రాజీవ్ రెడ్డి కి పదవి దక్కించుకొని పంతం నెగ్గించుకున్నారు. బుట్టా రేణుక ను కర్నూలు ఎంపీ అభ్యర్థి గా అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో ఎమ్మిగనూరు వైసిపి పార్టీలో గందరగోళం మొదలైంది. బుట్టానే నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు పరిస్థితి ఏంటి.. వారి పయనం ఏటు వైపు అనే చర్చ జరుగుతోంది. దీంతో కొంతమంది సీనియర్ నాయకులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరి వైసిపి అధిష్ఠానం కాస్త ఆలోచించాల్సిన అవసరం ఏంతైనా ఉందటున్నారు నియోజకవర్గ ప్రజలు.

## ఫీజు లేకున్న వైద్యము చేసిన డాక్టరు రామిరెడ్డి



**కోవెలకుంట్ల, అక్టోబరు 30, ప్రభాతవార్త :** పేదలకు ఫీజు లేకున్న వైద్యము చేసి ఉచితంగా మందులు కూడా అందించిన సేవా దృక్పదము ఉన్న వ్యక్తి డాక్టరు రామిరెడ్డి మాజీ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని 50 సంవత్సరాలు పాటు వైద్య సేవలు అందించి 50 ఏళ్లల్లో స్వచ్చందము వైద్య సేవలు మానివేసిన డాక్టరు రామిరెడ్డిని గురువారముమాజీ యంయల్ఎ కాటసాని శాలువ కప్పి సన్మానించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ఫీజు లేకుండా వైద్యము చేసి చివరకు మందులు కూడా ఉచితంగా పేదలకు అందించిన వ్యక్తి రామిరెడ్డి అన్నారు. గ్రామీణ వైద్య సేవలకు అయన పెట్టిన ముద్ర చిరస్మిరణీయం అన్నారు. నేటి యువ డాక్టర్లకు రామిరెడ్డి అదర్శము కావాలన్నారు. వైద్యుగడు దేవుడి రూపం అనే మాటరను నిజం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈకార్యక్రమంలో రాంమోహన్‌రెడ్డి భీమిరెడ్డి ప్రతాపరెడ్డి చిక్కెపల్లి ప్రసాదరెడ్డి అంబటి రవికుమారురెడ్డిలు పాల్గొన్నారు.

# ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంపై వాలంటీర్లకు శిక్ష



**చిప్పగిరి, అక్టోబర్, 30, ప్రభాతవార్త :** చిప్పగిరి మండలంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం పై ఎన్ఆర్ఈజీఎస్ వాలంటరీకు టీచర్స్ శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏపీవో జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ఎంపీడీవో అల్ల బకాష్ ఎంఈఓ. శ్రీమతి సావిత్రమ్మ హాజరైనారు .ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వయోజన విద్యా సూపర్వైజర్ శ్రీ కె రమణయ్య హాజరై చిప్పగిరి మండలం నందు 1570 మంది నిరక్ష రాశులను అక్షరాసులుగా చేయడం జరుగుతుందని చెప్పడం జరిగినది. అదేవిధంగా వాలంటరీ టీచర్స్ కు మీ గ్రామాలలో మీకు ఇచ్చిన టార్గెట్ ప్రకారము. ఒక వాలంటరీ టీచర్ పదిమందికి చదువు చెప్పాలని మండలంలోని చదువురాని నిరక్షరాశులకు చదవడం రాయడం చిన్నచిన్న లెక్కలు చేయడము వంటివి నేర్పించాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత గురించి చెప్పడం జరిగినది ఈ కార్యక్రమానికి హాజరైన మండల ఎంపీడీవో వాలంటరీ టీచర్స్ ను ఉద్దేశించి మీకు కేటాయించిన పదిమందికి మీరు చదువు చెప్పాలని చదువు యొక్క ఆవశ్యకతను గురించి వివరించి చెప్పారు మండలం నందు ఉల్లాస అక్షరాంధ్ర కార్యక్రమం ఒక యజ్ఞంలో జరగాలని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు వాటి గురించి వివరించి చెప్పారు .ప్రతిరోజు సాయంత్రం ఒక గంట పాటు చదువు చెప్పాలని అన్నారు. చదువు నేర్చుకున్న నిరక్షరాశుల పురుషులకు మార్చిలో ఎన్ఐఓఎస్ పరీక్ష ఉంటుంది ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల ఎంఈఓ మాట్లాడుతూ గ్రామాలలో నిరక్షరాశులయిన పురుషులకు చదువు నేర్పించాలని ఏ ఇంటిలో అయినా ఇంటి పెద్ద చదువుకున్నరో ఆ ఇల్లు చదువు సిరి సంపదలతో మరియు నాగరికతతో ఉంటుందని ఆన్నారు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని పేర్కొన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలోఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది రఘు, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లొద్దు..!

: ఎస్సై నిరంజన్ రెడ్డి



**పెదకడబూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లొద్దని ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు గురువారం మండల పరిధిలో హనుమాపురం సమీపంలో ఉన్న ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాల నందు ఆదోని ఏఎంవిఐ ఖాన్ తో కలిసి ర్యాగింగ్ , సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని వాటి జోలికి వెళితే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాటి జోలికి వెళ్లకుండా మంచిగా చదువుకొని లక్ష్యం చేరుకోవాలన్నారు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి విషయాన్ని తెలుసుకోవాలన్నారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి చదువుకున్న కాలేజీకి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా వైస్ ప్రిన్సిపాల్ సుశీలమ్మ అధ్యాపకుల బృందం అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 3న శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం



**మిడుతూరు, అక్టోబరు 30,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నందికొట్కూరు చెర్కుచెర్ల బాట యందు నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ బాల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నవంబరు 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లుగా కమిటీ నిర్వాహకులు తెలిపారు. 1న ఉదయం గంగానయనం, గోపూజ, శ్రీమహాగణపతి పూజ, సాయంత్రం దీక్షా హోమాలు, 2న వేదపారాయణం, ఉపచార పూజ, దీక్షా హోమము, 3న ఉదయం ఉపచార పూజలు, ప్రతిష్టాంగ హోమాలు, 10.43 గంటలకు ఉత్తరాభాద్ర నక్షత్రయుక్త ధనుర్లగ్నము నందు యంత్ర విగ్రహ ప్రతిష్టాపనలు, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు, జ్వాలా దర్శనం, బలి ప్రధానం , మహా పూర్ణా హుతి, కలశ మార్జనం , మహాదాశీర్వచనం, అన్న సంతర్పణ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందాలని వారు కోరారు.

## మధ్యాహ్నభోజన పథకంను అకస్మికంగా తనిఖీ



**నందవరం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకాన్ని నందవరం మండల తహశీల్దార్ కె శ్రీనివాసులు అకస్మికంగా తనిఖీచేశారు. గురువారం మండల కేంద్రమైన నందవరం జిల్లా పరిషత్ పాఠశాల నందు ఆయన పర్యటించారు. మధ్యాహ్న భోజనం పిల్లలకు ఏవిధంగా అందిస్తున్నారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి ధ్వంసం అయిన అయ్యప్పస్వామి దేవాలయం రహదారి



**నందికొట్కూరు, అక్టోబరు 30,ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయాలనికి వెళ్ళే రహదారి (మెటల్‌రోడ్) పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో అయ్యప్ప భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి రోడ్డును పరిశీలించారు. ప్రతి రోజు వందల సంఖ్యలో అయ్యప్ప భక్తులు, మాలదారులు గుడికి దర్శనానికి రావడం జరుగుతున్నదని రోడ్డుం లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అయ్యప్ప మాలదారులు వారి దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ఛైర్మన్ మాట్లాడుతు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా రోడ్డు మరమ్మత్తులు చేపట్టి డ్రైనేజీలను తాత్కాలిక సర్దుబాట్లు చేయాలని సూచించారు. అలాగే గుడితో పాటు ఇక్కడ చాల నివాసగృహాలు ఉండడం వలన శాశ్వత పరిష్కారంగా రహదారి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించేదుకు చర్యలు తీసుకుంటామని, అయ్యప్ప భక్తులకు, మాలదారులకు ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ దినేష్‌కుమార్ స్థానికులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పరిరక్షిస్తే సంపూర్ణ ఆరోగ్యం కల సాకారం అవుతుంది



**కర్నూలు విద్య, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు ఒక మొక్కనాటి దాన్ని పరిరక్షిస్తే సంపూర్ణ ఆరోగ్యం కల సాకారం అవుతందని సిల్వర్ జూబ్లి కళాశాల ప్రిన్సిపాల్, క్లస్టర్ యూనివర్సిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఎస్బీఐ ఎమ్మెస్సార్‌నగర్, సిల్వర్‌జూబ్లి కళాశాల ఎన్‌సిసి 9(ఎ) బాలికల బెటాలియన్ సంయుక్త ఆధ్వర్యంలో క్లస్టర్ యూనివర్సిటి క్రీడా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్, బ్యాంకు మేనేజర్ గడ్డం రాజేష్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈసందర్బంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ మొక్కలు ఎంత ప్రశాంతమైన వాతావరణంలో పెరిగితే అంత మంచిగాలి వీస్తుందని దీని ద్వారా మనిషి ఆరోగ్యం మరింత పెరుగుతుందన్నారు. ఎస్బీఐ మేనేజర్ గడ్డం రాజేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిసరాల్లో తలా ఒక మొక్క నాటి పరిరక్షించాలని సూచించారు. ఈసందర్బంగా ఎన్‌సిసి బాలికల క్యాడెట్స్‌కు బ్యాంకు మేనేజర్, రిజిస్ట్రార్ అకౌంట్ బుక్కులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి, ఎగ్జామినేషన్ డీన్ డా.నాగరాజ్ శెట్టి, డా.బి అనుషా, ఆర్థికశాస్త్ర అధ్యాపకులు డా.ఎల్లా కృష్ణ, బ్యాంకు సిబ్బంది ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలి

– జాతీయ ఆరోగ్యమిషన్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి



**ఆళ్లగడ్డ, అక్టోబరు 30, ప్రభాతవార్త:** అధిక వర్షాల వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్యలోపం, అపరిశుభ్రత పరిసరాల వలన, తాగునీరు కలుషితం కావడం ప్రజుల అనారోగ్యాలకు గురవుతారని, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని తక్షణమే గ్రామాల్లో ప్రజలకు వైద్యం అందించడానికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని జాతీయ ఆరోగ్యమిషన్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.అంకిరెడ్డి తెలిపారు. బుధవారం అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శంచారు. ఆరోగ్యకేంద్ర మెడికల్ అధికారులు డా.స్వాతి, డా.లిఖిత్‌రెడ్డి, సూపర్‌వైజర్‌తో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటువ్యాధులు ప్రభలకుండా అన్నిరకాలుగా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయం, శానిటేషన్ సిబ్బందితో సమన్వయంగా పారిశుద్ధ్యపనులు, తాగునీటి ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ చర్యలు చేపట్టేటట్టు క్షేత్రస్థాయిలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, సచివాలయం ఆరోగ్యసిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సూచనలివ్వాలన్నారు. అలాగే ఎన్‌సిడి 4.0 సర్వే నిర్లక్ష్యం చేయరాదని, అభా కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కాన్పుల సంఖ్య పెంచాలన్నారు. ఈకార్య క్రమంలో కమ్యూనిటి హెల్త్ అఫీసర్ సుగుణ, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ, స్టాఫ్ నర్సు యశోధ, ఫార్మసీ అఫీసర్ వాసవిలు పాల్గొన్నారు.

## కూటమి ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం



**కోడుమూరు,అక్టోబర్ 30, ప్రభాతవార్త :** గత 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనల్లో చేసింది ఏది లేదని కోడుమూరు వైసీపీ నాయకులు యాపదిన్నె మద్దిలేటి విమ ర్శించారు. సూపర్‌సిక్స్ పథకాలతో జనంను మోసం చేశా రని, ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీలపై కూటమి పార్టీల నేతలు ఊస్సెత్తడం లేద న్నారు. వారికి అభివృద్ధిని పట్టించుకోకుండా గ్రామాలల్లో బెదిరింపులు,ధౌర్జాన్యాలు,ఊరురా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని ఆరోపించారు. వీటిపై ఆ పార్టీలు అనుసరించే ఆరాచకాలను ప్రజల దగ్గరకు తీసుకెళ్తన్నామని చెప్పారు. గాడితప్పిన పాలనపై తమ నేత మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు,కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి నాయకత్వాన్న కూటమి పాలనపై చేపట్టే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. వైసీపీ నాయకులు మహింద్ర గౌడ్ పాల్గొన్నారు.

## తుపాను భాదితులకు తేదేపా బరోసా



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 30, ప్రభాతవార్త :** సుండిపెంటలో మొంథా తుపానుకు ఇబ్బందులు పడ్డ కాలనీ వాసుల గృహాలను గురువారంనాడు శ్రీశైలం మండలం తేదేపా ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి అయా కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. బాదిత కుటుంబాలకు అల్పాహరంతో పాటు రెండు పూటల బోజనవసతిని ఏర్పాటు చేసారు. దెబ్బతిన్న కుటుంబాలకు బరోసా కల్పించారు. నిరాశ్రుయులైన వారికి ప్రభుత్వం నుండి అందవలసిన రాయితీలను అందే విధంగా చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రధాన కార్యదర్శి నాగేళ్ల సురేస్, ఉమామహేశ్వరరావు, మలేష్, సామేల్, పాల్గోన్నారు.

## నిరక్షరాస్యులను విద్యావంతులుగా తీర్చిదిద్దాలి

– ఎంపీడీఓ వరలక్ష్మి



**హాలహర్వి, అక్టోబరు30, ప్రభాతవార్త;** గ్రామాల్లోని నిరక్ష్యరాస్యులను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని 1040 మందిని నిరక్ష్యరాస్యులను గుర్తించడం జరిగిందన్నారు. నిరక్ష్యరాస్యత నిర్మూలన కోసం ప్రభుత్వం వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 104 వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో వలంటీర్లు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిరక్ష్యరాస్యులకు చదువు చెప్పాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతిఒక్కరూ విద్యావంతులైనప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రతాప్, సూపర్‌వైజర్ రమణయ్య, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు సహాయం



**రుద్రవరం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తమతోటి చదువుకున్న తమప్రాణ స్నేహితుడు అనారోగ్యంతో మృతిచెందిన సంఘటనను తెలుసుకున్న తోటి స్నేహితుని కుటుంబాన్ని అదుకోవడానికి తోటి స్నేహితులు ముందుకు వచ్చారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కెపిఆర్ఎస్ చంద్రశేఖర్‌రావు (చిట్టిబాబు) గత వారం అనారోగ్యంతో మృతిచెందారు. తనస్నేహితుడు మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరీ ఉన్నత పాఠశాలలో 1983 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్నతోటి విద్యార్థులు అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చి రూ.33 వేలు, నిత్యావసర సరుకులు మిత్రుని భార్య చంద్రకళకు బుధవారం అందజేశారు. 1983 బ్యాచ్ తరుపున సహాయం అందజేసిన మిత్రులు బాలగురప్ప, ఆనంద్‌బాబు, బండారు బాలరాజు, టిపి నరసింహారావు, ఎస్ సుబ్బరాయుడు, వుశేన్‌సా, యల్లాలు కలిసి మిత్రుడు ఇంటివద్దకు వెళ్లి సరుకులు అందజేశారు.

## మునగాలల్లో అంగన్‌వాడీ కేంద్రంకు స్వంత భవనం ఏర్పాటు చేయండి

**గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** గూడూరు మండలం మునగాలల్లో అంగన్‌వాడీ సెంటర్‌కు స్వంత భవనంను నిర్మించాలని కోరుతూ గురువారం గ్రామ ప్రజలు ఎంపిడివో టి.క్రిష్ణమోహన్ శర్మకు వినతి పత్రంను అందజేశారు. ఈ విషయంపై అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రస్తుతం ఇక్కడ కొనసాగుతున్న అంగన్‌వాడీ సెంటర్‌లో 90 మంది దాకా చిన్నారులు విద్యను అభ్యషిస్తున్నారని గ్రామ ప్రజలు ఎంపిడివోకు విన్నవించారు. విద్యార్థులకు ప్రస్తుతం అద్దె భవనంలో ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిస్తున్నాయని వారు ఎంపిడివో దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంకు స్వంత భవనంకు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## మానవుడు బుద్ధిజీవిగా జీవించాలంటే సత్సంగత్వం ఎంతో అవసరం

– తితిదే డా.మల్లు వేంకటరెడ్డి



**నందికొట్కూరు, అక్టోబరు 30,ప్రభాతవార్త:** మానవజన్మను చరితార్థం చేసుకొనుటకు ప్రతి మాసం ఒక సందేశమేనని, ప్రతి మనిషికి నియమనిష్టలు ఎంతో అవసరమని, మానవుడు బుద్ధిగా జీవించాలంటే సత్సంగత్వం ఎంతో అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తితిదే కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురష్కారించుకొని పట్టణంలోని కోటవీధిలోని శ్రీ వీరభద్ర భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు ధార్మిక సప్తాహాన్ని ఆయన ప్రారంభించారు. గురువారం మొదటి రోజు ప్రవచనంలో భాగంగా డమామ్ జగదీశ్ కార్తిక మాస విశిష్టత, దీప,దాన ఉపవాస మహిమలను గురించి సోదాహరణంగా వివరించి భక్తులను ఆలోచింపజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప మాట్లాడుతు తితిదే దేవస్థానములు కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం పట్టణ ప్రజల యొక్క సుకృతమన్నారు. స్కాలర్స్ విద్యా సంస్థల అధ్యక్షులు కాశ్మూరి లక్ష్మి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. తితిదే హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్‌రెడ్డి, సాయిరాం విద్యాసంస్థల అధినేత పల్లా సుధాకర్‌రెడ్డి, వ్యాపారవేత్త మాకా శేషయ్య, కౌన్సిలర్ వీరబొమ్మ రూపాశ్రీనివాస్, మహిళా మండలి సభ్యులు పార్వతమ్మ, వరలక్ష్మి, రజని, లక్ష్మిదేవి, శారదమ్మ, అర్చకులు శేఖర్, ఎస్.చక్రధర్, ప్రిన్సిపాల్ వై.వెంకటేశ్వర్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేఎస్ఎస్ గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలి



**దేవనకొండ, అక్టోబరు30, ప్రభాతవార్త;** కేఎస్ఎస్ గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రమైన దేవనకొండలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ విజయ్ భాస్కర్‌గౌడ్ అధ్యక్షతన మండలంలోని నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొని కేఎస్ఎస్ కుటుంబ సాధికార సారధుల నియామకం గురించి చర్చించారు. టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ కేఎస్ఎస్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. 60 ఓటర్లకు ఇద్దరు కేఎస్ఎస్ నమోదు చేసుకోవాలన్నారు. అలాగే గ్రామ కమిటీలు వివరాలు పూర్తి చేసిన వెంటనే టీడీపీ ఇన్‌చార్జికి అందించాలన్నారు. కేఎస్ఎస్‌ను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, నాయకులు రామారావునాయుడు, మల్లయ్య, మల్లికార్జున గౌడ్, రాజశేఖర్‌గౌడ్, మల్లేపల్లి రంగడు, రాజాసాహెబ్, బండపల్లి శ్రీనివాసులు, సర్పంచులు నాగరాజు గౌడ్, భాస్కర్, శేషిరెడ్డి, చిన్నరామప్ప, టీఎన్ఎస్ఎఫ్ పెద్దయ్య, డీలర్ బండ్లయ్య, మస్తాన్, సుభాన్, దేవేంద్ర, ఉమేష్, తర్నెకల్ చిన్నవెంకప్ప, నాగేష్, చిన్నరాముడు, జాన్సన్‌బాబు, వెంకటేష్, కౌలుట్ల పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ విజయవంతం చేయండి



**ఆస్పరి, అక్టోబరు 30, ప్రభాతవార్త :** నవంబరు 1వ తేదీన హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీకి దళితులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విఝయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజప్ప మాదిగ పిలుపు నిచ్చారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గావాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున దళితులు అధిక సంఖ్యలో పాల్గోనాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**తుగ్గలి,అక్టోబరు 30,ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కారించుకొని రాతన గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు తుగ్గలి ఎస్సై బాల నరసింహులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజారాణి ఆధ్వర్యంలో గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు దేశ సరిహద్దుల్లో పహరా కాస్తూ ప్రాణ త్యాగం చేసిన సైనికులు, దేశంలో అంతర్గత భద్రతకు అహోరాత్రులు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసులు ఎన్నటికి స్మరణీయులే, అంతర్గత శత్రువులు, సంఘ విద్రోహ శక్తులు..టెర్రరిస్టులు ఇలా సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తుల నుంచిప్రజలకు రక్షణ కల్పించడం కత్తిమీద సాములాంటిదన్నారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు మాధవి, స్వప్న పాల్గొన్నారు.

## గల్లంతైన నాగేశ్వరయ్య అచూకి విస్తృత గాలింపు

– గాలింపు చర్యల పర్యవేక్షణలో డీఎస్పీ, సిఐ



**పాములపాడు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** బుధవారం ఉధృతంగా ప్రవహిస్తున్న భవనాశి నదిలో గల్లంతైన నాగేశ్వరయ్య అచూకి కొరకు ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు, ఎస్‌డిఆర్ఎఫ్ బలగాలు, లోకల్ పోలీసులు నదిలో ఐదు బోట్లతో, ఒక డ్రోన్ కెమెరాతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. తీవ్రంగా శ్రమించినప్పటికి నాగేశ్వరయ్య అచూకి లభ్యం కాలేదు. గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

## ఎస్సీ కాలనీలో అవగాహన సదస్సు



**పత్తికొండ,అక్టోబరు 30,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్సీ కాలనీలో తహసిల్దార్ హుస్సేని, ఎస్ఛభ్యూ బాబు, ఆర్.ఐ.శ్రీనువాసులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతు పౌర్ణమి దినోత్సవం సంధర్భంగా వీధివీధిన వాడవాడలలో అందరు కులమాతాలకు అతీతంగా అందరు సమానంగా చూడాలన్నారు. ఎక్కడైన కులమాతాలు బేధాలు చూపితే ఫిర్యాదు చేయవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక, హెచ్ఛభ్యూ ఓ నాగరాజు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో వైసీపీ రచ్చబండ కోటి సంతకాల సేకరణ



**బనగానపల్లె, అక్టోబరు 30,ప్రభాతవార్త:** మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీచేపడుతున్న కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం గురువారం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణ సహస్ర ట్రేడర్స్ వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయం వల్ల పేద విద్యార్థులు వైద్యవిద్యకు దూరం అవుతన్నారని ఈ చర్యను మనమంతా వ్యతిరేకిస్తున్నామని మీరంతా మద్దతు తెలపాలన్నారు. అనంతరం సంతకాలు సేకరించారు. బనగానపల్లె మండల వైసీపీ అధ్యక్షులు సన్నల జనార్ధన్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార్యకార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, అక్తార్ జాయిద్ వుశేన్, అబ్దుల్ ఫైజ్, తోట బుచ్చిరెడ్డి, జిల్లెల శంకర్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, అనిల్, పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు (దేవుడు) చక్రవర్తి, సాధక్, గౌండా నాగరాజు, శ్రీనివాసనాయక్, నీలి శ్రీనివాసులు, యర్రగుడి రామసుబ్బారెడ్డి, జిటి వెంకటరామిరెడ్డి, కృష్ణ, సూరిబాబు, యశ్వంత్‌రెడ్డి, అల్లి వుశేన్, జగదీశ్వర్‌రెడ్డి, ఈసారి శ్రీను, కనిటికెవాని కుంట మోహన్‌రెడ్డి, మెట్టుపల్లె రమణ, మద్దయ్య, దస్తగిరి, గౌస్‌పీర్, యూనూస్, అబ్బాస్, శంకర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి కొలిమిగుండ్లకు రాక

**కొలిమిగుండ్ల, అక్టోబరు 30, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి శుక్రవారం ఉదయం 9 గంటలకు బెలుంగుహాల వద్ద గ్రామాల వారిగా కార్యకర్తల సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకునేందుకు నేడు కొలిమిగుండ్ల మండలానికి వస్తున్నట్లు టిడిపి మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సమావేశంలో పాల్గొనాలని టిడిపి మండల నాయకులు తెలిపారు.

## ఊపిరిపీల్చుకున్న రైతులు



**కొలిమిగుండ్ల, అక్టోబరు 30, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని రైతులు మొంథా తుఫాన్ కంటే ముందుగా కొన్నిగ్రామాల్లో శనగ పంటను వేశారు. మరి కొన్ని గ్రామాల్లో భూమి అరకపోవడంతో శనగపంట వేయలేదు. మొంథా తుఫాన్ కారణంగా మూడు రోజులుగా కురుస్తువర్షాలు అగిపోవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మొంథాతుఫాన్ ఎడతెరిపి లేకుండా వర్షం ఈరోజు వరకు కురిసి వుంటే శనగపంట వేసిన రైతులకు భారీ నష్టం వాటిల్లేదని పలువురు పేర్కొంటున్నారు. శనగపంట వేయని రైతులు కూడ భూమి అరినవెంటనే పంట వేయడానికి సిద్దంగా ఉన్నట్లు పలువురు రైతులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా మొంథా తుఫాన్ అగిపోయి కొలిమి గుండ్ల మండల రైతులకు మేలు జరిగిందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



**రుద్రవరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** మైనర్ బాలురకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ మహమ్మద్ రఫీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక అమ్మవారిశాల నాలుగురోడ్ల కూడలిలో వాహనాలను ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే అటువంటి వారికి జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ఈయన వెంట ఏఎస్ఐ బాలన్న, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తహశీల్దార్ కార్యాలయానికి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి



**బేతంచెర్ల, అక్టోబరు 30, ప్రభాతవార్త:** నిత్యం వివిధ ధృవపత్రాల కోసం వచ్చే ప్రజలకు అనుగుణంగా తహశీల్దార్ కార్యాలయానికి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆర్‌విఎఫ్, ఎపీఎస్ఎఫ్ సంఘాల ప్రతినిధులు వినతిపత్రానికి తహశీల్దార్ నాగమణికి గురువారం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ రైతులు వివిధ ధృవపత్రాల కోసం వచ్చే విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కనీస వసతులైన మూత్రశాలలు, తాగునీటి వసతులు కల్పించడంతో పాటు వేచివుండేందుకు కుర్చీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈసౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు.రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ఏపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగ సురేంద్రయాదవ్ తదితరులున్నారు.

## నియోజకవర్గస్థాయి పోటీల్లో పెద్దకడబూరు విద్యార్థి ప్రతిభ



**మంత్రాలయం, అక్టోబరు30, ప్రభాతవార్త;** నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో జరిగిన నాలుగు మండలాల విద్యార్థుల మధ్య జరిగిన కాంపటీషన్‌లో పెద్దకడబూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాలే వీరేంద్ర విజేతగా నిలిచాడు. నియోజకవర్గంలోని కౌతాళం, పెద్దకడబూరు, మంత్రాలయం, కోసిగి పాఠశాలల నుంచి మొత్తం 12 మంది విద్యార్థులు పాల్గొనగా, పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాలే వీరేంద్ర విజేతగా నిలిచాడు. వ్యాసరచన, వకృత్వపు, క్విజ్ పోటీల్లో ఉత్కంఠగా సాగిన పోటీల్లో పెద్దకడబూరు విద్యార్థి విజేతగా నిలిచాడు. వీరేంద్ర విజయం పట్ల స్థానిక ఎంఈఓ రాగన్న, పెద్దకడబూరు జెడ్పీ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం గోట్ల చంద్రశేఖర్ అభినందించారు. విద్యార్థుల్లో పోటీల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో న్యాయనిర్ణేతలుగా జూనియర్ కళాశాల అధ్యాపకులు మద్దిలేటి, చిలకలడోన హెచ్ఎం రాజశేఖర్, ఉపాధ్యాయులు నల్లారెడ్డి, బసవరాజు, రామచంద్ర, నాగరాజు, సువర్ణజోషి, రాఘవేణి పాల్గొన్నారు.

## తుఫాన్ తీవ్రత తాళలేక గొర్రెలు మృతి



**కొత్తపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తుఫాన్ తీవ్రత తాళలేక 69 గొర్రెలు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని జడ్డువారిపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న తుఫాన్ వర్షానికి అనారోగ్యభారీన పడి గొర్రెలు మృతిచెందడంతో గొర్రెల యజమానులు అవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల యజమానులు కోరుతున్నారు.

# రహదారి విస్తరణకు సహకరించండి : మంత్రి టీజీ భరత్

**: కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ..**
**: భూమి, భవనాలు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం**



**కర్నూలు అక్టోబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి :** నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహదారి విస్తరణకు భూమి, భవన యజమానులు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి రహదారి విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, దాన్ని తగ్గించేందుకు రహదారి విస్తరణ అవసరం ఉందన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని, బాధితులందరూ సహకరిస్తే పనులు వేగంగా పూర్తి చేయగలమని తెలిపారు. మొత్తం 180 పైగా ఆస్తులు విస్తరణలో ప్రభావితమవుతున్నాయని, ప్రస్తుతం ఉన్న రహదారిని 50 అడుగుల వరకు విస్తరించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో 175 మీటర్ల వరకు విస్తరణ పనులు చేపడుతున్నామని వివరించారు. ఆస్తి కోల్పోయే బాధితులకు ఆస్తి విలువకు నాలుగు రెట్లు విలువైన టిడిఆర్ బాండ్‌లు జారీ చేస్తామని, భవనాల నష్టం విషయంలో ఆర్‌అండ్‌బి శాఖ తరఫున నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. పూర్తిగా ఆస్తి కోల్పోయే వారికి నగర పరిధిలోనే ప్రత్యామ్నాయ స్థల కేటాయింపు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని, సందేహాలను అధికారులు నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. త్వరితగతిన బాధితులు ముందుకు వస్తే, అందరికీ ఒకేసారి న్యాయం చేయడానికి వీలవుతుందన్నారు. కాబట్టి అందరూ నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నాటికి మున్సిపల్ భవనం పూర్తి చేయాలి..

**: నూతన కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి టీజీ భరత్**



**కర్నూలు కార్పొరేషన్ అక్టోబర్30 ప్రభాతవార్త :** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నూతన కార్యాలయ నిర్మాణ పనులను కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం చిన్నదిగా, ఇరుకుగా ఉన్నందువల్ల పరిపాలనా సౌకర్యాన్ని మెరుగుపరుచేందుకు, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించేందుకు కొత్త భవనం తక్షణం పూర్తి చేయాల్సిన అవసరముందని మంత్రి చెప్పారు. రూ.28 కోట్లతో ఈ భవనాన్ని చేపడుతున్నామని, సుమారు 50 పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. భవనం 3 అంతస్తులుగా ఉండగా, పూర్తి విస్తీర్ణం సుమారు 3.12 ఎకరాలు ఉందన్నారు. ఇటీవలే తొలి బిల్లులు మంజూరు చేయించానని, ఇక పనులలో ఆలస్యం జరగకుండా వీలైనంత వేగంగా పనులను పూర్తి చేస్తామన్నారు. కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత కార్యాలయం లేనందువల్ల నూతన కార్యాలయాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాసౌకర్య దృష్టిలో పెట్టుకొని నిర్మాణ పనులను నాణ్యతతో వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామన్నారు. అలాగే పాత మున్సిపల్ కార్యాలయాన్ని త్వరలో వెంకటరమణ కాలనీ వద్ద ఉన్న ఫ్రైడ్ ప్లాజాకు తరలించి పాత భవనాన్ని కూల్చడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, టిపిఈ ఖాసిం వలి, కార్పొరేటర్ కురబ పరమేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెసి

**: పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని రేపటిలోగా పూర్తి చేయాలి జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**



**దొర్నిపాడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త;** జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ దొర్నిపాడు మండలం, కోటకొండ గ్రామంలో పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయ అధికారి ద్వారా ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ రైతు కూడా ఈ ప్రక్రియలో మినహాయించబడకూడదని, పంట నష్టం అంచనాలు 100 శాతం ఖచ్చితంగా ఉండేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. మెంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పంట నష్టం అంచనాల సేకరణకు సంబంధించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇస్తూ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలపై యమపాశంలా వేలాడుతున్న విద్యుత్ తీగలు

**మిడుతూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన మిడుతూరులోని ఎస్సీ కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలపై యమపాశంలో విద్యుత్ తీగలు వ్రేలాడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు తెలిపారు. ఇటీవల ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి ఎక్కడ తీగలు తెగిపడిపోతాయోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయపడిపోయి సభంధిత అధికారులకు తెలిపిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఈ విషయంపై గ్రామ సర్పంచ్‌కు, విద్యుత్ ఏఈ కి ఆరు నెలలుగా మొరపెట్టుకున్న వారు పట్టించుకోవడంలేదని ఏదైన జరగరానిది జరిగే విద్యార్థుల పరిస్థితి ఏమవుతుందోనని తల్లిదండ్రులు, కాలనీవాసులు, ఆంధోళన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైన సంభంధిత విద్యుత్ అధికారులు స్పంధించి వెంటనే విద్యుత్ స్థంబాన్ని మరో చోట ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## స్పందించిన జాయింట్ కలెక్టర్

**– ధన్యవాదాలు తెలిపిన ఎంపిటిసి**

**రుద్రవరం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను గురువారం జాయింట్‌కలెక్టర్ కార్తీక్ తనిఖీచేశారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర పార్టీ సూచనల మేరకు స్పందించిన జాయింట్ కలెక్టర్‌కు కోటకొండ బిజెపి ఎంపిటిసి భగవాన్ ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని దెబ్బతిన్న మొక్కజొన న్ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జేసి రైతులకు భరోసా ఇచ్చారు. నష్టపరిహార నివేదికలను వ్యవసాయ అధికారులు పంపాలని అదేశాలు జారీచేశారు. ఈయన వెంట తహాశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్, వ్యవసాయ అధికారి సుమతి, విఆర్వో గురుస్వామి, విఆర్‌ఏలు టిడిపి నాయకులు జి రాజు, రైతులు పాల్గొన్నారు.

## పరవళ్లు తొక్కుతున్న తుంగభద్ర

**హాలహర్వి, అక్టోబరు30, ప్రభాతవార్త;** కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో పలు జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయం పరవళ్లు తొక్కుతోంది. జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. ఎగువ నది పరివాహకంలోని తీర్థనహళ్లి, శివమొగ్గ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు 24 వేలకు పైగా క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఐదు గేట్లు ఎత్తి 18 వేల క్యూసెక్కుల నీరు దిగువకు నీరు విడుదల చేశారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డ్యాం అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం డ్యాంలో 80.003 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. 24.500 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో వస్తుందని డ్యాం అధికారులు చెప్పారు.



# పెద్దగొనేహాల్ గ్రామ పంచాయతీ నిధులు.. స్వాహా..!

**– పట్టించుకోని గ్రామ సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**

**హొళగుంద, అక్టోబరు30, ప్రభాతవార్త;** హొళగుంద మండల పరిధిలోని పెద్దగొనేహాల్ గ్రామ పంచాయతీ నిధులను స్వాహా చేసిన గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలపై చర్యలు తీసుకోవాలని గ్రామ ఉప సర్పంచ్ ధనలక్ష్మి భర్త వెంకటరాముడు, దళిత సమాఖ్య నాయకులు నల్లమల్లేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా గురువారం హొళగుందలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలలిత దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీడీఓతో వారు మాట్లాడుతూ గ్రామంలో రూ.20 లక్షలు పంచాయతీ నిధులలో కేవలం రూ.3 లక్షల వరకు మాత్రమే అభివృద్ధి పనులు చేసి, పంచాయతీ నిధులను స్వాహా చేశారన్నారు. రూ.3.20 లక్షల అభివృద్ధి పనులకు గానూ కేవలం రూ.1.50 లక్షలకు మాత్రమే బిల్లులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచు, ఉప సర్పంచ్‌గా తన భార్య ధనలక్ష్మి పదవి చేపట్టినప్పటి నుంచి గ్రామంలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి




పనులు చేయలేదని మండిపడ్డారు. ఇప్పటివరకు పంచాయతీ నిధులలో రూ.15 లక్షల వరకు నగదు డ్రా చేసినట్లు లెక్కలు చేపిస్తున్నారని, వాటికి సంబంధించిన ఆధారాలు తనతో ఉన్నాయని పత్రికా విలేకరులకు తెలిపారు. హొళగుంద మండలంలో అభివృద్ధికి నోచుకోని గ్రామం ఏదైనా ఉందంటే అతి పెద్దగొనేహాల్ గ్రామమేనన్నారు. ఈ విషయంపై గతంలో ఎంపీడీఓ, ఈఓపీఆర్‌డీకి పలుమార్లు విన్నవించినా పట్టించుకోకుండా పంచాయతీ నిధులను స్వాహా చేశారని ఆరోపించారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోయినా పంచాయతీ నిధులు పడుతున్నాయని, చేయని పనులను చేసినట్లు చూపిస్తూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. జిల్లా పంచాయతీ అధికారులు పెద్దగొనేహాల్ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపడితే మరెన్నో విషయాలు గ్రామ ప్రజలకు నిజా నిజాలు తెలుస్తాయన్నారు. గ్రామంలో గ్రామ సర్పంచు, కార్యదర్శి, గ్రామ సభ నిర్వహించకుండా గ్రామసభ తీర్మానం లేకుండా ఉప సర్పంచు, వార్డుమెంబర్ల సంతకాలు లేకుండానే పంచాయతీ నిధులు స్వాహా చేశారన్నారు. దీనిపై విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దగొనేహాల్ గ్రామ పంచాయతీ గాకుండా మండలంలోని చాలా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, కార్యదర్శులు కుమ్మక్కై లక్షల్లో పంచాయతీ నిధులను స్వాహా చేశారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారము అందిస్తాం : మంత్రి బిసి

**: నియోజక వర్గంలో ప్రాదమికంగా.. 6828హెక్టార్లలోనష్టన**
**: అత్యధికముగా మొక్క జొన్న 3210హెక్టార్లలో**

**కోవెలకుంట్ల, అక్టోబరు 30, ప్రభాతవార్త** మొంథా తుపాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారము అందించి రైతుల కన్నీళ్లుతుడుస్తానని రాష్ట్ర రోడ్డు భవనాలు,. పెట్టుబడులు, మౌళిక వసతుల వాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బుదవారము నియోజక వర్గంలోని కోవెలకుంట్ల, సంజామల మండలాలో అయన సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంలో దెబ్బతిన్న వరి ఇతర పంటలను పరిశీలించారు. ఈసందర్భముగా గ్రామ తెలుగు దేశం నాయుకుడు గజ్జల వుశేనయ్య మంత్రి స్వాగతము పలికారున అయన సారథ్యంలో మంత్రి పంటలను పరిశీలించారు. అనంతరము పెద్దకొపెర్ల చిన్నకొపెర్ల గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను మంత్రి పరిశీలించడానికి వెళ్లగా అక్కడ వాగు ఉదృతమంగా ప్రవహిస్తుండగా గ్రామ నాయకులు బుచ్చన్న, శివశంఖరరెడ్డిలు ట్రాక్టరును ఏర్పాటు చేయగా వెంటనే మంత్రి ట్రాక్టరు స్వయంగా నడుపుతూ వెల్లి అక్కడి పంటలను పరిశీలించారు. అనంతరము కోవెలకుంట్ల పట్టణంలోని స్వామి నగరు కాలనీని సందర్శించి కాలనీ వాసులకు నేనున్నాను అంటు భరోసా ఇచ్చారు. అటు తర్వాత మండల పరిదిలోని గుల్లదుర్తి గ్రామానిక చేరుకుని అక్కడ వరి పత్తి పంటలను మంత్రి పరిశీలించారు. అటు తర్వాత మండల కేంద్రమైన సంజామలకు



చేరుకుని అక్కడ పెండెకంటి కిరణ్‌కుమారు సార్థ్యంలో పంటలను పరిశీలించారు. అటు తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో పంట నష్టముపై అదికారులతోమసమీక్ష చేపట్టారు. ఈసందర్భముగా విలేకర్లతో మాట్లాడుతూ బనగానపల్లె నియోజక వర్గంలోని 4 మండలాలో అన్ని రకాలు పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రాదమిక అంచాల ప్రకారము మొత్తం 6828యహెక్టార్లఓ పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు అందులో అత్యదికముగా మొక్క జొన్న పంట సుమారు 3210 హెక్టారంలో దెబతిన్నదని చెప్పారు. అలాగే వరి పంటకు సంబందించి 1359 హెక్టార్లలో శనగ 750, యమినుము 309, కంది 817 హెక్టార్లు మిరప 180 హెక్టార్లు, పతి 200హెక్టార్లఓ నష్టము వాటిలిందని చెప్పారు. ఇది కేవలము ప్రాదమిక పంచాలు మాత్రమే అన్నారు. కోవెలకుంట్ల, సంజామల మండలాల్లోని వ్యవసాయ రెవెన్యు శాఖ అదికారులునష్టపోయిన పంటను పరిశీలివంచి రైతులతో మాట్లాడి ప్రాదమికంగ ఖఒక అంచనాకు వచ్చారని చెప్పారు. ముఖ్యంగా మొక్క జొన్నకు సంబందించితీవ్ర నష్టం జరుగడముతో రైతులుతీవ్రంగా అందోళన వ్యకంత చేస్తున్నారు. ప్రతి రైతుకు తగిన న్యాయం చేయాలనే అలోచనలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి రైతును అదుకోనే బాద్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఎవ్వరూ అందోళన చెందాల్సిన అవసరము లేదన్నారు. ఈకార్యక్రమంలో రెండు మండలాల యంపిడిఓలు, జిల్లా వ్యవసాయ అదికారి మద్దిలేటి, ఎడిఎ సుదాకరు, ఎఓలు సుదాకరరెడ్డి, తెలుగు దేశం నాయకులు యస్ఎ గఫూరు, సుబ్బారెడ్డి, గజ్జల వుశేనయ్య , బుచ్చన్న, వెంకటేశ్వరరెడ్డి మురళీ, రాజశేఖరు, కిరన్‌కుమారు. అన్ని శాఖ ల అదికారులు పాల్గొన్నారు.



# మొంథా తుపాన్ వరదలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు విస్తృతం..!

**: నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్ ఆదేశాలతో**
**: ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ పర్యవేక్షణలో పోలీసులు**
**: ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సేవలు**
**: ప్రజలకు వరదలో ప్రాణ నష్టం జరగకుండా పోలీసుల కట్టుదిట్టమైన భద్రత**



**ఆత్మకూరు, అక్టోబర్30, ప్రభాతవార్త:** మొంథా తుపాన్ భీభత్సవానికి నల్లమల అడవి ప్రాంతంలో సిద్దాపురం అలుగు రాత్రి సమయంలో ఉధృత్తంగా ప్రవహించడంతో వెంటనే పోలీసులు అప్రమత్తమై వాహనదారులకు, ప్రయాణికులకు ఎలాంటి ఆవాంచీనయ సంఘటనలు తలెత్తకుండా నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్ ఆదేశాలతో భవనాశివాగు, విఆర్‌ఎస్పీ ప్రాజెక్టు గేట్లతో వరదనీరు అధికంగా ప్రవహించడంతో వరదలో ప్రాణ నష్టం జరగకుండా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డిల ఆధ్వర ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి వాగులు, వంకలు, ప్రాజెక్టుల దగ్గరకు ప్రజలు వెళ్లకుండా పోలీసులు విస్తృతంగా వారి సేవలను అందించారు. ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్‌లో రాత్రి, పగలు తేడా లేకుండా రెండు రోజుల పాటు పోలీసులు ప్రజలకు ఎలాంటి ఆవాంచానీయ సంఘటనలు తలెత్తకుండా ప్రవహిస్తున్న వరదనీటిని దృష్టిలో ఉంచుకోని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పోలీసులు ఎన్నో సేవలను అందిస్తున్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని కురుకుంద, కొట్టాలచెరువు, ఇందిరేశ్వరం, శ్రీపతిరావుపేట గ్రామాలతో పాటు కొత్తపల్లి మండలంలోని నందికుంట, లింగాపురం, బావాపురం, దుద్యాలతో పాటు పలు గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఆత్మకూరు – దోర్నాల వెళ్లే రహదారిలో సిద్దాపురం అలుగు ఉధృతంగా ప్రవహించడంతో బైర్లూటి చెంచుగూడెంలో వాహనాలను నిలిపి వేసి అక్కడ ఉన్న డ్రైవర్లకు, ప్రయాణికులకు భోజన వసతులు కల్పించి మేము ఉన్నామంటూ పోలీసులు భరోసా కలి ్పంచారు. తుపాన్ తగ్గుముఖం పట్టిన ప్రజలు గ్రామాలలో వాల



స్థితిగతులు ఎలా ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆత్మకూరు అర్బన్ సిఐ రాము జేసిబి సహాయంతో భవనాశివాగు దాటి వడ్లరామాపురం, కురుకుంద, కొట్టాలచెరువు గ్రామాలలో పర్యటించారు. ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తూ నష్టపోయిన రైతన్నల పంట పొలాలను, దాన్యంతో పాటు వరదలకు తెగిన చెరువుల ఆనకట్టలు, రహదారులు, గ్రామ ప్రజలకు కావాల్సిన సదుపాయాలపై పోలీసులు ప్రజలతో కలసి పలు ప్రాంతాలు సందర్శించారు. మొంథా తుపాన్‌లో ఆత్మకూరు పోలీసులు అందించిన సేవలను ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి

**– ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**
**– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**పాములపాడు, అక్టోబరు 30. ప్రభాతవార్తః**



అధికారులు ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలుంటాయని గ్రామాల్లో సర్పంచుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి పని చేయాలని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం ఎంపీడివో కార్యాలయం నందు ఎంపీపీ సరోజివర్జీనియా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయి మండలాభివృద్ధి, అధికారుల పనితీరునుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు త్వరలో ఏర్పాటు చేస్తుందని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందిస్తుందని రైతులు ఎలాంటి అందోళన చెందవద్దన్నారు. భానుముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయాన్ని తక్షణమే గ్రామపంచాయితీకి అప్పంగిచుకోవాలని ఎంపీడివో జేఈకి అదేశించారు. తహాశీల్దార్ కార్యాలయానికి రెండు వాహనాలు వెళ్లెవిధంగా రోడ్డు నిర్మించేందుకు స్థల పరిశీలన చేయాలని డిప్యూటి తహాశీల్దార్‌కు అదేశించారు. భానకచర్ల, ఇతర గ్రామాల్లో మంజూరైన సీసీ రోడ్లు తక్షణమే నిర్మించాలని, భానకచర్లలో సీసీ రోడ్డు ఎందుకు నిరి ్మంచలేదని ఏఈపై ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు. అంతకంటే ముందు వివిధశాఖల వారిగా అధికారుల హాజరును పర్యవేక్షించారు. గైర్హాజరైన ఎలక్ట్రికల్ ఏఈకు మెమోలు జారీచేయాలని ఎంపీడిఓను అదేశించారు. కార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, ఏవో మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ సుప్రియ, ఐసిడిఎస్ సిడిపివో మంగావలి, ఎంఈవో బాలాజీ నాయక్, డా.నాగలక్ష్మీదేవి, పశువైద్యాధికారి భాస్కర్, ఏపీఎం ఉమా మహేశ్వరీ, ఏపీవో జయంతి, జేఈలు సువర్చల, రాఘవేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్‌నాయక్, సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, లలితాప్రభావతి, హెచ్‌డబ్ల్యువో అనిత పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఉపాధి కోసం ఊరొదులుతున్న జనం

**తుగ్గలి, అక్టోబరు 30, ప్రభాతవార్త:**



ఉన్న ఊళ్ళో పనలు చేసుకొని కలోగంజో తాగి బతికే అనేక కుటుంబాలు ఇప్పుడు ఇక్కడ ఉపాధి కరువై వలసబాట పట్టారు. ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో పెట్టుబడులు కూడా చేతికి రాక తీవ్రంగా నష్టపోయారు. కుటుంబ భారం మోయలేక అప్పులపాలై ఉపాధి కోసం ఊరు వదిలి పొరుగున ఉన్న తెలంగాణ, కర్ణాటక, రాష్ట్రాలకు వలస వెళుతున్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో బులోరా వాహనంలో బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు ఊళ్ళొదిలి వెళుతున్నారు. ప్రభుత్వం ఏ మాత్రం అదుకోలేదు. పెట్టుబడులకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక రైతులు కూలీలు కూడా పనుల కోసం మూటముల్లే సర్దుకొని పిల్లా పాపలతో ఇళ్ళకరు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు తరలివెళుతున్నారు. దీంతో ఉపాధి పనుల్లో అవినీతికి అడ్డుకట్ట వేసి ఉపాధి హామీ పథకం పటిష్టంగా అమలు చేసి స్తానికంగా ఉపాధి పనులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు,

## రూ.5,96,018లు సిఎం రిలీఫ్ చెక్కులు

**– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**పాములపాడు, అక్టోబరు 30, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని పాములపాడు, మద్దూరు, వేంపెంట, కృష్ణారావు పేట, భానుముక్కల, ఎర్రగూడూరు గ్రామాలకు చెందిన 9 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ,5,96,018ల చెక్కులను ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పంపిణి చేశారు. లోకేశ్వర్‌రెడ్డి కుటుంబానికి రూ.48 వేలు, వెంకటలక్ష్మీకి రూ.25,768లు, శంకర్ కుటుంబానికి రూ.63.961లు, శ్రీనివాసులు కుటుంబానికి రూ.41.048లు, శమునాబీ కుటుంబానికి రూ.85,695లు, నారాయణ గౌడ్‌కు రూ.49.838లు, శ్రీనివాసరెడ్డికి రూ.22,163లు, లక్ష్మీదేవికి రూ.1,67,974ల, కుమార్‌కు రూ.91,571ల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ముఖ ్యమంత్రి సహాయ నిధి ఎన్నోకుటుంబాలకు అసరా నిలుస్తుందని ప్రతి కుటుంబం ముఖ్యమం త్రిని మరవకుండా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్‌లు లక్ష్మీకాంత్‌రెడ్డి, గోవిందు, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, సన్ని, రాంచౌదరి, కృష్ణయ్య, నబిరసూల్, సురేష్, ఉపేంద్ర, రాముడు, సర ్పంచ్‌లు రామస్వామి, వరప్రసాద్, మాణిక్యమ్మ, వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పెంచికలపాడులో పత్తికొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త ః** గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో గురువారం కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి పత్తికొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ఆయన రైతులతో మాట్లాడారు. రైతుల శ్రేయస్సు కోసం ఇక్కడ పత్తి కొనుగోలు చేసేందుకు రైతులకు అవకాశం కల్పించామన్నారు. రైతులు పండించుకున్న పత్తిని గ్రామంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ–మార్కెట్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోని మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను అనుసరించి పత్తిని కొనుగోలు చేస్తామన్నారు. 8 శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాళ్లకు 8వేల వరకు ధరను కల్పిస్తున్నామన్నారు. సకాలం పత్తిని కొనుగోలుకు తీసుకురావాలని, గ్రేడింగ్ కార్యక్రమంలో అధికారులకు రైతులు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు అధికారి దారప్ప, కూటమి నాయకులు పాల్గొన్నారు.